


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

# కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 22 సెప్టెంబర్ 2025 14 పేజీలు




## నేటి నుండి శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

### - విద్యుత్ కాంతులతో రాజన్న క్షేత్రం ముస్తాబు

**సూర్య వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర క్షేత్రం దసరా నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబయింది.దసరా నవరాత్రులు, బతుకమ్మ పండుగ సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. ఆలయ ప్రాంగణాలు మొత్తం విద్యుత్ దీపాలతో అలంకరించబడి విరాజిల్లుతున్నాయి.భక్తులు, ముఖ్యంగా బతుకమ్మ ఆడే మహిళలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు ఆలయ అధికారులు పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవ ఎల్ రమాదేవి సిబ్బందికి తగిన సూచనలు చేశారు.

(మిగతా 2లో)

# ఒక్కేసి.. పువ్వేసి.. చందమామ..

### - ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమైన వేడుకలు

### - ఊరు వాడ ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు

**సూర్య ఉమ్మడి కరీంనగర్ ప్రతినిధి**

ఒక్కేసి... పువ్వేసి చందమామ అంటూ మహిళలు పాట పాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ వేడుకలను ఘనంగా ప్రారంభించారు. బతుకమ్మ పండుగలో భాగంగా మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మతో వేడుకలు ప్రారంభమయ్యాయి.తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే పూల పండుగ ఎంగిలిపూల బతుకమ్మ పండుగను ఆదివారం మహిళలు, చిన్నారులు ఘనంగా జరుపుకున్నారు. పూలతో దేవుళ్ళను పూజించే సంస్కృతినీ తెలంగాణ ఆడపడుచులు బతుకమ్మను ఆరాధిస్తారు. తీరొక్క పూలతో రంగు రంగులతో అలంకరించిన బతుకమ్మలను పేర్చి లక్ష్మీదేవి గౌరమ్మను పూజించి ఆడుతూ పాడారు. మహిళలు, చిన్నారులు డిజే పాటలతో, కొలాటాలతో ఆడుతూ పాడుతూ ఉల్లాసంగా బతుకమ్మ పండుగ జరుపుకున్నారు. (వివరాలు లోపలి పేజిల్లో)





# జీఎస్టీ సంస్కరణలవల్ల జరిగిన నష్టమేంది?

### - దమ్ముంటే మీడియా ముందు చెప్పండి
### - ఇడ్లీ, దోశ, వడ అంటూ పనికిమాలిన మాటలు మాట్లాడమేంది?
### - దేశ ఆర్థిక మంత్రి నిర్మలా దక్షిణాది వ్యక్తే కాదా?
### - కొండా లక్ష్మణ్ బాపూజీ.....మీరే తెలంగాణ స్పూర్తి
### - కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
### - కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళి అర్పించిన బండి సంజయ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జీఎస్టీ సంస్కరణల వల్ల ప్రజలకు జరిగిన నష్టం ఏమిటో దమ్ముంటే మీడియా ముందు చెప్పాలి. ఇడ్లీ, దోశ, వడ అంటూ పనికిమాలిన మాటలు మాట్లాడటం సరికాదు" అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు.దేశ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా దక్షిణాది వ్యక్తే కావడంతో, నిజంగా సమస్యలుంటే ఆమె దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవచ్చని సూచించారు. "అడ్డగోలుగా విమర్శలు చేసి ప్రజలను తప్పుదారి పట్టించడమేంటి?" అని ఆయన ప్రశ్నించారు.కరీంనగర్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి (మిగతా 2లో)



### నిబంధనలకు విరుద్ధంగా

# మోటారు డ్రైవింగ్ స్కూళ్ల నిర్వహణ

### - అధికారుల "సహకారం"తోనే అని ఆరోపణలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా కొందరు మోటారు డ్రైవింగ్ స్కూళ్లు నిర్వహిస్తూ అధికారులకు ప్రజలకు మధ్య " వారధి" గా నిలుస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. డ్రైవింగ్ స్కూల్ నిర్వహణ అంత ఈజీ కాదని, మోటారు డ్రైవింగ్ చట్టంలో పొందు పరిచిన నిబంధనలు తప్పకుండా పాటించాలని అనుభవజ్ఞులు పేర్కొంటున్నారు. అయితే నిబంధనల్లో సగం కూడా పాటించకుండానే జిల్లాలో మోటారు డ్రైవింగ్ స్కూళ్లు కొనసాగుతున్నాయని దీనికి అధికారుల " సహకారం" కూడా తప్పనిసరిగా ఉండి ఉంటుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### - డ్రైవింగ్ నేర్పడం నుండి లైసెన్స్ ఇప్పించేవరకు అంతా వారిదే

డ్రైవింగ్ నేర్చుకోవడం కోసం మోటారు డ్రైవింగ్ స్కూల్ కు వెళ్లి వారు అడిగిన ఫీజు చెల్లిస్తే చాలు. డ్రైవింగ్ నేర్పడం నుండి లైసెన్స్ ఇప్పించే వరకు అంతా వారే చూసుకుంటారు. లర్నింగ్ కోసం వెళ్లే వారికి ఎలాంటి "ఇబ్బందులు" లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తుంటారు. ఒక్కో మోటారు డ్రైవింగ్ స్కూల్ కు ఒక్కో కోడ్ ఉంటుందని, ఆ కోడ్ ఆదారంగా డ్రైవింగ్ లో పూర్తి స్థాయి శిక్షణ పొందకున్నా లైసెన్స్ జారీ చేస్తుంటారని పలువురు ఆరోపిస్తున్నారు. మరోవైపు లైసెన్స్ రెన్యూవల్, వాహనాల ఫిట్ నెస్, వాహనాల సిసిలు తీయడం, వాహనాలు ఒకరి పేరు నుండి మరొకరి పేరుకు మార్చడం వంటి సేవలన్నీ అధికారులకు ఇబ్బందులు (మిగతా 2లో)

# పోలీసుల తీరుపై సెల్ టవర్ ఎక్కి నిరసన

## - బాధితునికి పోలీసుల కౌన్సిలింగ్

సూర్య, హుజురాబాద్

తనపై పోలీసులు చేయి చేసుకున్నారని పోలీసుల తీరును నిరసిస్తూ ఆదివారం హుజురాబాద్ పట్టణంలో సెల్ టవర్ ఎక్కి టేకుమట్ల శ్రీనివాస్ అనే వ్యక్తి నిరసన తెలిపాడు. బాధితుడు శ్రీనివాస్ కథనం ప్రకారం... హుజురాబాద్ పట్టణంలోని మామిండ్ల వాడకు చెందిన తాను దళిత బంధు ద్వారా డీజే సౌండ్స్ కొనుగోలు చేసి వ్యాపారం చేసుకుంటున్నానని, దుర్గామాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శనివారం రాత్రి బాలికల పాఠశాల వద్ద విగ్రహాన్ని తీసుకెళ్తున్న సందర్భంగా పోలీసులు తన డీజేను తీసుకెళ్లడానికి ప్రయత్నించగా తాను ఆపానని, దాంతో తనపై పోలీసులు చేయి చేసుకున్నారని అన్నారు. తన జీవనోపాధి అయిన డీజే ను వద్దంటే ఎలా అని, తాను సెల్ టవర్ ఎక్కి ఆదివారం నిరసన తెలిపానని అన్నారు. కాగా సెల్ టవర్ ఎక్కి



శ్రీనివాస్ నిరసన తెలుపుతున్నాడన్న విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, పలువురు సెల్ టవర్ దగ్గరికి వచ్చి శ్రీనివాస్ ను సెల్ టవర్ దిగమని విజ్ఞప్తి చేసిన పోలీసులు తనకు న్యాయం చేసే వరకు దిగనని చెప్పాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి శ్రీనివాస్ కు ఫోన్ ద్వారా నచ్చ చెప్పగా, అతను శాంతించి టవర్ దిగాడు. పోలీస్ స్టేషన్ లో హుజురాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్ శ్రీనివాస్ కు కౌన్సిలింగ్ నిర్వహించి, మరోసారి ఇలా చేయవద్దని మందలించి ఇంటికి పంపించారు. అనంతరం సిఐ కరుణాకర్ మాట్లాడుతూ ఉత్సవాల సందర్భంగా ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా డీజే లు పెట్టరాదని, ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే మాత్రం కేసులు పెట్టడం జరుగుతుందని అన్నారు.



## కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

సూర్య కరీంనగర్




కరీంనగర్ లోని కట్టరాంపూర్ లో గల కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో విద్యార్థులందరికీ ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తీరొక్క రంగురంగుల పూలతో చిన్నారులు బతుకమ్మను అలంకరించారు. ఆటపాటలతో నృత్యాలు చేస్తూ, ఆనందోత్సవాల మధ్య సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా కాకతీయ స్మార్ట్ కిడ్స్ స్కూల్ కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ అర్చన దంపతులు పాల్గొని, బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను చిన్నారులకు వివరించారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మ, ప్రకృతికి ప్రతీకా అని కొనియాడారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ సతీమణి అర్చన, చిన్నారులు, ఉపాధ్యాయినీలతో కలిసి బతుకమ్మ ఆడుతూ ఆనందాన్ని పంచుకున్నారు. తీరోక్క రంగురంగుల పూలతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని ఆకట్టుకుంది. ప్రతి పండుగను సాంప్రదాయబద్ధం గా విద్యార్థులతో కలిసి జరుపుకోవడం మా పాఠశాల ప్రత్యేకతని అన్నారు. విద్యార్థులకు ప్రతి పండుగ గురించి అవగాహన కల్పించేలా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము అని పాఠశాల యాజమాన్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దంపతులు గున్నాల క్రాంతి కుమార్ అర్చన, వైస్ ప్రిన్సిపాల్ పెద్ది సందీప్, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వివేకానంద కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

సూర్య కరీంనగర్ టౌన్



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ,పీజీ కళాశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో స్త్రీలు రంగురంగుల పూలను పేర్చి బతుకమ్మను అలంకరించి తొమ్మిది రోజులు ఘనంగా ఈ పండుగను జరుపు కుంటారన్నారు. ఈ పండుగ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబమని కొనియాడారు. అనంతరం విద్యార్థినిలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి సాంప్రదాయం వస్త్రాలంకరణతో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్, ఏసిఓ బి. సంపత్ కుమార్, ఏవో బి. శ్రావణ్ కుమార్, కామర్స్ విభాగాధిపతి డాక్టర్ ఆర్. గోపి కృష్ణ, కె. జ్యోతి, కె. కిరణ్ జ్యోతి, ఎన్. శారద, ఎం. రజిత, అధ్యాపక బృందం,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 23న ఉచిత మెగా ఆయుర్వేద శిబిరం

సూర్య కరీంనగర్

పదవ జాతీయ ఆయుర్వేద దినోత్సవ సందర్భంగా ఈనెల 23వ తేదీ మంగళవారం ఉదయం10 గంటల నుండి 3 గంటల వరకు ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ రాంనగర్ లోని స్థానిక ఆయుర్వేద వైద్యశాలలో ఉచిత ఆయుర్వేద మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇన్చార్జి డాక్టర్ యస్రబ్ సుల్తానా తెలిపారు. ఈ శిబిరంలో రోగులకు కాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు, అర్షమొలలు, హైబీపీ, జీర్ణ వ్యవస్థకు సంబంధించిన వ్యాధులు, అసిడిటీ, మలబద్ధకం,కిడ్నీ స్టోన్స్, జలుబు, దగ్గు, దమ్ము ,మొదలగు అన్ని రకాల ప్రస్తుత, దీర్ఘకాలిక వ్యాధులకు వైద్య నిపుణులచే పరీక్షించి ఉచితంగా ఆయుర్వేద మందులను పంపిణీ చేస్తామని వారు తెలిపారు.కావున ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి ఈ శిబిరాన్ని వినియోగించవలసిందిగా వారు కోరారు.

### టిఎన్జీఓ నాయకులకు వినతిపత్రం అందజేసిన

## ఉమ్మడి కరీంనగర్ సీనియర్ లైసెన్స్డ్ సర్వేయర్లు

సూర్య కరీంనగర్



ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీనియర్ లైసెన్స్ సర్వేయర్లు భూభారతి చట్టంలో తమ సేవలకు ప్రాధాన్యత కల్పించాలని కోరుతూ టిఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీని వాస్ రెడ్డి, కార్యదర్శి సంగెం లక్ష్మణ్ రావులకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ "మీ సమస్యల పరిష్కారాని కి కృషి చేస్తాను. రాష్ట్ర జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాను" అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సర్దార్ హర్మిందర్ సింగ్, జిల్లా సర్వే, ల్యాండ్ రికార్డ్ యూనియన్ అధ్యక్షు డు శ్రీనివాస్, కార్యదర్శి జీవన్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా లైసెన్స్ సర్వేయర్ యూనియన్ అధ్యక్షుడు జగన్ మోహన్, కార్యదర్శి విజేందర్ రెడ్డి, సర్వేయర్లు వెంకటేశం, లక్ష్మణ్, కరుణాకర్,కృష్ణ,సురేష్, రాజు, గోపా ల్, శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మార్క్ ఫెడ్ గ్రౌండ్‌లో రాంలీలా కార్యక్రమం బ్రహ్మాండంగా నిర్వహిద్దాం

### - స్థానికులు..వాకర్స్‌తో కలిసి ఏర్పాట్లు పరిశీలించిన సుడా చైర్మన్

సూర్య కరీంనగర్



గత పదిహేను సంవత్సరాలుగా మార్క్ ఫెడ్ గ్రౌండ్ లో జరుగుతున్న రాంలీలా కార్యక్రమాన్ని ఈ సంవత్సరం కూడా బ్రహ్మాండంగా నిర్వహిద్దామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఏర్పాట్లు స్థానిక మాజీ కార్పొరేటర్లు మల్లికార్జున రాజేందర్,బోనాల శ్రీకాంత్, దిండిగాల మహేష్,వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రమోద్ రావు,గంధం శ్రీనివాస్ గౌడ్,హరీష్ గౌడ్ తదితరులతో కలిసి ఉదయం వాకర్స్ తో కలిసి ఏర్పాట్లు పరిశీలించారు.గతంలో చేసిన వారి అనుభవాలు తీసుకొని సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి అందరితో కలిసి ఈ కార్యక్రమం విజయవంతం చేద్దామని నరేందర్ రెడ్డి అన్నారు.సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆదివారం ఉదయం మార్క్ ఫెడ్ గ్రౌండ్ లో మార్నింగ్ వాక్ చేశారు. ప్రజలతో కలసి నడుస్తూ ఆరోగ్యకరమైన జీవన శైలి ప్రాముఖ్యతను ఆయన వివరించారు.చైర్మన్ మాట్లాడుతూ రోజువారీ నడక శరీరానికి ఆరోగ్యాన్ని, మనసుకు ప్రశాంతతను ఇస్తుందిఅని అన్నారు గ్రౌండ్ లో సమస్యలు చైర్మన్ కు విన్నపించుకున్నారు వారి సమస్యలు వెంటనే పరిష్కరిస్తారు అని హామీ ఇచ్చారు అనంతరం షాల్వా తో సన్మానించారు మార్నింగ్ వాక్ సమయంలో నాయకులు, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి శ్రీ దేవి నవరాత్రోత్సవాలు ప్రారంభం

### - విద్యుత్ కాంతులతో రాజన్న క్షేత్రం ముస్తాబు

సూర్య వేములవాడ



శ్రీ దేవి నవరాత్రోత్సవాలు సోమవారం నుండి అక్టోబర్ 2 గురువారం వరకు (11) రోజులు జరుగనున్నాయి. ఈ సందర్భంగా ఆలయ ఆర్జిత సేవలైన నిత్య కళ్యాణములు, మహా లింగార్చన, శ్రీ సత్యనారాయణ వ్రతములు, ఆకులపూజలు, పల్లకి సేవలు నిలిపివేయనున్నట్లు అధికారులు తెలిపారు. అభిషేకములు, అన్నపూజలు మాత్రం సమయానుకూలంగా నిర్వహించబడునని, అక్టోబర్ 1 (మహర్నవమి): తెప్పోత్సవం, 2 వ తేదీ (విజయ దశమి): అంబారి సేవ, శమీ పూజలు ఉన్నందున, ఈ రెండు రోజుల్లో పెద్ద సేవ టికెట్లు కూడా నిలిపివేయబడతాయని, భక్తులు గమనించగలరని ఆలయ అధికారులు విజ్ఞప్తి చేశారు.నవరాత్రుల సందర్భంగా 22వ తేదీన అమ్మవారు శైలపుత్రీ దేవి అలంకారం, 23న బ్రహ్మచారిణి అలంకారం, 24న చంద్రఘంటా దేవి అలంకారం, 25న కూష్మాండ దేవి అలంకారం, కూష్మాండ దేవి అలంకారం, 27న స్కందమాత అలంకారం, 28న కాత్యాయినీ దేవి అలంకారం, కాళరాత్రి దేవి అలంకారం, 30న మహాగౌరీ దేవి అలంకారం, (దుర్గాష్టమి) 1వ తేదీన సిద్ధిదాత్రి దేవి అలంకారం, (మహర్నవమి) 02వ తేదీన శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారం, పాలవెల్లిలో శ్రీ రాజరాజేశ్వరీ దేవి అలంకారము, (విజయదశమి) దర్శనం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

## జీఎస్టీ సంస్కరణలవల్ల జరిగిన నష్టమేంది?

(మొదటి పేజీ తరువాయి)



సందర్భంగా ఘన నివాళులు అర్పించిన అనంతరం బండి సంజయ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు తదితరులు పాల్గొన్నారు."తెలంగాణ ఉద్యమానికి ప్రాణం పోసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తిదాయకుడు. చేనేత, బడుగు బలహీన వర్గాల కోసం ఆయన చేసిన త్యాగం చిరస్మం ణీయం. ప్రత్యేక తెలంగాణ కోసం తన నివాసాన్ని (జలదృశ్యం) ఉద్యమా నికి అంకితం చేసిన బాపూజీ నిజాయితీ, పట్టుదల నేటి తరానికి ఆదర్శం" అని బండి సంజయ్ అన్నారు.ఇక ప్రధాని నరేంద్రమోదీ పుట్టినరోజు (సెప్టెంబర్ 17) నుండి అక్టోబర్ 2 వరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న సేవా పక్షోత్సవాలు లో భాగంగా, రాష్ట్రంలో జీఎస్టీ సంస్కరణల ప్రయోజ నాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన వెల్లడిం చారు. కొనుగోలు దారులు, అమ్మకందారులను సన్మానించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు."జీఎస్టీ వల్ల సమగ్ర ఆర్థిక మార్పు లు వచ్చాయి. కానీ కొంతమంది సౌత్, నార్త్ అంటూ, ఇడ్లీ దోశ అంటూ అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. నిజంగా నష్టం జరిగితే ప్రజలకు నిజాలు చెప్పాలి. లేకపోతే ప్రజలే అటువంటి వారి మాటలకు సమాధానం చెబుతారు" అని బండి సంజయ్ హెచ్చరించారు.

## నిబంధనలకు విరుద్ధంగా మోటారు డ్రైవింగ్ స్కూళ్ల నిర్వహణ

(మొదటి పేజీ తరువాయి)




లేకుండా మోటారు డ్రైవింగ్ స్కూల్ నిర్వాహకులే చూస్తుంటారని వినికిడి. ఇప్పటికైనా జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న మోటారు డ్రైవింగ్ స్కూళ్ల పై తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

### - మోటారు డ్రైవింగ్ స్కూల్ నిర్వహణలో నిబంధనలివి

మోటారు డ్రైవింగ్ స్కూల్ నిర్వహించాలంటే తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి. సిమ్యులేటర్, 5 సంవత్సరాల అనుభవం గల డ్రైవర్, డీజీల్ మెకానిక్, కంప్యూటర్ స్క్రీన్ ఎక్సప్లయిన్ చేయటానికి బోర్డు, ఇంజన్, గేర్ బాక్స్, బ్రేక్ డ్రమ్స్, కారువిడిభాగాలు, స్పానర్స్, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, వాటర్, కుర్చీలు, బెంచ్ ల్యాండ్, వాలిడిటీ పిట్నెస్ ఉన్న కారు అది కూడా టాక్స్ ప్లేట్ కలిగి ఉండాలి. అయితే జిల్లాలో కొనసాగుతున్న చాలా మోటారు డ్రైవింగ్ స్కూళ్లలో మోటారు వాహన చట్టంలోని సగం నిబంధనలు కూడా అమలు కావడం లేదని తెలుస్తోంది.

# దమ్ముంటే స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టండి

**- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాల్యాల దేవయ్య -నర్సయ్య చల్మెడ పై చేసిన ఆరోపణలకు మండిపడ్డ బిఆర్ఎస్ నాయకులు**

**సూర్య, కోనరావుపేట**

దమ్ముంటే స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టండని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాల్యల దేవయ్య కాంగ్రెస్ నాయకులకు సవాలు విసిరారు. కాంగ్రెస్ నాయకులు శనివారం చల్మెడ పై చేసిన ఆరోపణలను ఖండిస్తూ కోనరావుపేట మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... కాంగ్రెస్ చేరిన వెంటనే బండ నర్సయ్య బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావుపై చేసిన ఆరోపణలు సహించేది లేదని కోనరావుపేట బిఆర్ఎస్ మండల నాయకులు తీవ్రంగా హెచ్చరించారు. మాజీ ఎంపీపీ చంద్రయ్య గౌడ్ మాట్లాడుతూ..., చల్మెడ వలసవాది కాదని, ఆయన స్వగ్రామమైన మల్కపేటలో గుడి, బడి నిర్మించడంతో పాటు ఆసుపత్రి ద్వారా పేదలకు ఉచిత వైద్యసేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. బండ నర్సయ్య పార్టీ కోసం ఏనాడూ కష్టపడలేదని,పదవి వ్యామోహంతో కాంగ్రెస్‌లో చేరారని అన్నారు. సెస్ వైస్ చైర్మన్ తిరుపతిమాట్లాడుతూ...ప్రజలకు సేవలు చేయకుండా విమర్శలే చేస్తున్నారు. వలసవాది



చల్మెడ అయితే నీది వట్టిమల్ల అయితే సిరిసిల్లలో ఎందుకు ఉంటున్నావో నర్సయ్య ముందు చెప్పాలని డిమాండ్ చేశారు.నీవు వలస వాదివి కాదా అని ప్రశ్నించారు. ఇష్టం వచ్చినట్లు నోరు పారేయడం మంచిది కాదని మండిపడ్డారు. కొలనూర్ ప్యాక్స్ మాజీ చైర్మన్ సంకినేని రాంమోహన్ మాట్లాడుతూ...కండువా మార్చితే పదవి ఉంటతి.కండువా మార్చకపోతే పదవి ఉండదా ?దీనికి కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ప్యాక్స్ చైర్మన్ కు బండ నర్సయ్య రాజీనామా చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలన్నారు. లేని పోనీ ఆరోపణలు చేస్తూ అబాసుపాలు కావద్దని సూచించారు. బిఆర్ఏస్ మండల అధ్యక్షుడు మాల్యాల దేవయ్య మాట్లాడుతూ.. .మూడు దశాబ్దాలు బిఆర్ఎస్‌లో పదవులు అనుభవించి ఇప్పుడు స్వార్థపరుడిలా కాంగ్రెస్‌లో చేరావని మండి పడ్డాడు.మూడు సంవత్సరాలు మా నాయకుడి పక్కనే ఉండి వెన్నుపోటు పొడిచా డన్నాడు. ఇకపై చల్మెడ పై విమర్శిస్తే మేము కఠినంగా సమాధానం ఇస్తామని హెచ్చరి ంచారు. అలాగే కాంగ్రెస్ పార్టీకి దమ్ముం టే సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలు పెట్టండి. మా నాయకుడి పనితనం, పార్టీ బలం మీకు తెలుస్తు ంది అని సవాల్ విసిరారు.ఈ సమావేశంలో ప్యాక్స్ వైస్ చైర్మన్ భూమిరెడ్డి, మాజీ సర్పంచులు కెందే గంగాధర్,కదిరె శ్రీనివాస్,మాజీ ఎంపీటీ సీలు,నాయకులు ప్రతాప్ రెడ్డి,అరె మహేందర్, పోకల సంతోష్,కాసారపు శ్రీనివాస్ గౌడ్, వంగపల్లి శ్రీనివాస్,జీవన్ గౌడ్,దొంతరవేని శ్రీనివాస్ గౌడ్,రమణ రెడ్డి,కాసర్ల రాజు,రత్నాకర్ రెడ్డి, ప్రవీణ్,శివతేజ రావు, మోహన్,గోపాల్ రావు,పొన్నం పర్శారాములు,కొమ్ము ఎల్లయ్య, శ్రీరాముల బాబు,మాదాస్ భూమయ్య,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూడు ఉద్యమాల ముద్దుబిడ్డ కొండా లక్ష్మణ్ బాపూజీ

**- బీజేపీ పట్టణ బిజెపి అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్**

**సూర్య, వేములవాడ**



సబ్బండ వర్గాల ఆశాజ్యోతి, స్వాతంత్ర్య సమరయోధులు,మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వర్ధంతి సందర్భంగా వారికి వేములవాడ పట్టణ బిజెపి అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో, మలి ఉద్యమంలో, నిరంకుశ నిజాం వ్యతిరేక పోరాటంలో, 1942 లో క్విట్ ఇండియా ,1969 నాటి తెలంగాణ తొలిదశ ,మలిదశ, తెలంగాణ విమోచన ఉద్యమాల్లో కీలక పాత్రలు వహించి, జీవితాంతం తెలంగాణ సమస్యలపై పోరాటం చేసిన, తెలంగాణ పక్షపాతి దివంగత కొండ లక్ష్మణ్ బాపూజీ అని వారు కొనియాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ న్యాయవాది వృత్తిని చేపట్టి, ఆనాడు నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించిన వారి పక్షాణ కేసులను వాదించి గెలిపించేవారని, నిజాం నిరంకుశ పాలనపై నిప్పుల వర్షం కురిపిస్తూ, ఆయన పాలన అంతానికి తిరుగుబాటు చేసి,నిజాం ప్రభువుపై బాంబులు విసిరిన ధైర్యశాలి బాపూజీ అని నరేందర్ కొనియాడారు. కొంతకాలం అజ్ఞాతంలో గడిపాడని, శాసన సభ్యులుగా,ఉమ్మడి రాష్ట్రంలో డిప్యూటీ స్పీకర్, పలు శాఖలకు మంత్రిగా పనిచేశారని ,తెలంగాణ తొలిదశ ఉద్యమంకై మంత్రి పదవికి రాజీనామా చేశారని, 1952లో తెలంగాణ కోసం ఢిల్లీలో దీక్ష చేపట్టారని, తన ఆస్తులను, జీవితాన్ని, ధారపోసి కొండంత వ్యక్తిత్వం, నిబద్ధత కల్గిన రాజకీయ ఆదర్శ నేతగా గుర్తింపు పొందిన మహానుభావుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని గుర్తుచేశారు. ఆదిలాబాద్ జిల్లా వాంకిడి గ్రామంలో 27 సెప్టెంబర్ 1915 లో జన్మించి 21 సెప్టెంబర్ 2012 లో మరణించాడని ,ఆయన మరణం వెనుకబడిన కులాలకు, తెలంగాణకు తీరని లోటని అన్నారు.

## అన్నపూర్ణకు ఎత్తిపోత- 3.27టిఎంసి లు

**సూర్య. ఇల్లంతకుంట.**

ఇల్లంతకుంట మండలం అనంతగిరి గ్రామ సమీపంలోని అన్నపూర్ణ రిజర్వాయర్ లోకి గత రెండు రోజులుగా నీటి ఎత్తిపోత నిలిపివేయగా, ఆదివారం మరోసారీ ఒక పంపు ద్వారా నీటినిఎత్తిపోత ను ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు.3.5 టిఎంసిల సామర్థ్యంగల రిజర్వాయర్ లో 3.27 ల టిఎంసిల నీరుంది. మిడ్ మానేరు నుండి 3200 ల క్యూసెక్కుల నీటిని అన్నపూర్ణ కు ఎత్తిపోయగా,ఎగువ వున్న రంగనాయక కు 3300 క్యూసెక్కుల నీటిని అధికారులు వదులుతున్నారు.

## బతుకమ్మ వేడుకలకు ఏర్పాట్లు చేయని ప్రభుత్వం

**- జడ్పి మాజీ వైస్ చైర్మన్. సిద్ధం వేణు.**

**సూర్య, ఇల్లంతకుంట**



తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరు ముఖ్యంగా మహిళలు అత్యంత వైభవంగా జరుపుకునే అతి పెద్ద పండుగ బతుకమ్మ అని, ప్రపంచంలోనే పూలను పూజించే ఏకైక ప్రాంతం తెలంగాణ అని అలాంటి పండగ కోసం గ్రామాలలో కనీసం ఏర్పాట్లు చేయకపోవడం సిగ్గుచేటు అని, ఇది మహిళ లోకాన్ని అవమానించినట్టేనని జడ్పి మాజీ వైస్ చైర్మన్ సిద్దం వేణు పేర్కొన్నారు ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బతుకమ్మ పండుగ వేడుకలు ప్రారంభమైనప్పటికీ గ్రామాల్లో కనీసం విద్యుత్ దీపాలు వెలగడం లేదని,గ్రామాల్లో శుభ్రపరిచే పరిస్థితి అంతకన్న లేవని,ప్రభుత్వం బతుకమ్మ పండగను పట్టించుకోక పోవడం వల్ల పండగ పూట పల్లెలు కళ తప్పిపోయినట్లు కనబడటం చాలా బాధాకరమన్నారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో లక్షల్లో అప్పులు చేసి పెండింగ్ బిల్లులకోసం ఎదురు చూస్తున్నారని,గ్రామాలలో ఫీల్డ్ అసిస్టెం ట్,పారిశుధ్య కార్మికులకు 3నెలలుగా జీతాలు ఇవ్వకుండా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సద్దుల బతుకమ్మ పండగలోపు పెండింగ్ బిల్లులు విడుదల చేసి ఉద్యోగులకు జీతాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని బిఆర్ఏస్ పార్టీ పక్షాన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సావనపల్లి వనజ -అనిల్ కుమార్,మీసరగ·oడ్ల అనిల్ కుమార్,ఇల్లంతకుంట పట్టణ అధ్యక్షులు కూనబోయిన రఘు, పెద్దలింగపూర్ మాజీ ఉపసర్పంచ్ కుమార్, భాగయ్య, కేశవేణి శ్రీనివాస్, బర్ల రమేష్, గుంటి మధు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన ఎంగిలిపూల బతుకమ్మ

**సూర్య. ఇల్లంతకుంట.**

తెలంగాణ రాష్ట్ర పండుగ అయిన బతుకమ్మ,తొలి రోజుఅయిన ఎంగిలి పూల బతుకమ్మ పండుగను ఆదివారం ఉదయాన్నే మహిళలు,పిల్లలు పూలను సేకరించి పూజించి బతుకమ్మ లను పేర్చుకొని మండలంలోని గ్రామాల్లోని వాడ వాడాల్లో బతుకమ్మ లను పెట్టి ఉయ్యాలో ఉయ్యాలో అని పాటలు పాడుకున్నారు. అనంతరం నిమజ్జనం చేశారు.

## బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో....

**- ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు**

**సూర్య గంభీరావుపేట**



బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో... అంటూ మండల వ్యాప్తంగా బతుకమ్మ సంబరాలు ఎంగిలిపూల బతుకమ్మతో మొదలయ్యాయి. తీరక్క పూలతో అంగరంగ తీర్చిదిద్దిన బతుకమ్మలు వాడవాడలా కొలువుదీరాయి. మొదటి రోజు ఎంగిలిపువ్వు పండుగతో బతుకమ్మ సంబరాలు ప్రారంభమయ్యాయి. తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి ఆడపడుచులంతా ఆటపాటలతో వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం బతుకమ్మలను స్థానిక చెరువులలో నిమజ్జనం చేశారు.

## బతుకమ్మ దసరా ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**- ఎస్సై జె. రమేష్**

**సూర్య చందుర్తి**



బతుకమ్మ దసరా ఉత్సవాలను చందుర్తి మండల ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని చందుర్తి ఎస్ఐ.జే రమేష్ మండల ప్రజలకు సూచించారు. ఆదివారం రోజున బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభమైన సందర్భంలో ఎస్సై రమేష్ పత్రిక ముఖంగా మాట్లాడుతూ బతుకమ్మ దసరా ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతలలో పోలీసులకు సహకరిస్తూ పండగలను ప్రశాంతంగా జరుపుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఈ సందర్భంగా సూచించారు. పండగలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఉత్సవాల లో భాగంగా అమ్మవారి మండపాల వద్ద డీజే బాక్సులు పెట్టి ప్రజలకు ఇబ్బందులు గురి చేయొద్దని డీజె లకు అనుమతి లేదని అనుమానాస్పద వ్యక్తులపట్ల ఉత్సవాలలో ప్రజలు జాగ్రత్త గా ఉండాలని ఈ సందర్భంగా సూచించారు.

## ఘనంగా ప్రారంభమైన పూల పండగ

**సూర్యముస్తాబాద్**



ముస్తాబాద్ మండలంలో ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ పండుగ శనివారం కన్నుల పండుగగా జరిగింది.తొలి రోజు ఎంగిలి పూల బతుకమ్మను హిందూ సాంప్రదాయం ప్రకారం తంగేడు పూలు,గునుగు, తామర, చామంతి, బంతి వంటి పూలను సేకరించుకొని ఇంటికి తెచ్చి మహిళలు బతుకమ్మలను రంగురంగుల పూలతో చూడు ముచ్చటగా పేర్చి నూతన వస్త్రాలను ధరించి మహిళలు ఎంతో సంబరంగా బతుకమ్మలను కొంది సేపు తమ ఇంటి ముందట అలుకు చల్లి ముగ్గులు వేసి అచ్చట బతుకమ్మను పెట్టి ఊది బత్తిలి వెలిగించి మొక్కులు చెల్లించుకుని బతుకమ్మ ఆట ఆడారు.అనంతరం వారి వారి వాడలలోని ప్రధాన కూడళ్ల వద్ద పెట్టి మహిళలు అందరూ కలిసి సామూహికంగా బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో ,,,,బంగారు బతుకమ్మ ఉయ్యాలో ,,,, ఎంగిలి పువ్వు బతుకమ్మ ఉయ్యాలో,,,,,,అంటూ పాటలు పాడుతూ బతుకమ్మ ఆట ఆడారు,అనంతరం మహిళలు వారికి అందు బాటులో ఉన్న పెద్దచెరువు వద్ద గల బతుకమ్మ ఘాట్ లో నిమజ్జనం చేశారు.అనంతరం మహిళలు ఇంటి వద్ద తయారు చేసుకొనీ వెంట తీసుకుని వెళ్లిన కారపు వంటలను తీపి వంటలను,ఒకరినొకరు వైనాలుగా పంచుకున్నారు.అయితే ఎంగిలి పూల బతుకమ్మను తయారు చేయడానికి ఒకరోజు ముందు రోజే పూలు తెచ్చి నీళ్లలో వేసి ఉంచుతారు.పువ్వులు ఇలా నిద్ర చేయడంతో వీటిని ఎంగిలి పూలు అంటారు.ఇంటి పెద్దలకు పూజించి కొంచెం భోజనం చేసి.. ఇలా తెచ్చిన పువ్వులతో తొలిరోజు గౌరమ్మను భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. భోజనం చేసిన తర్వాత బతుకమ్మను తయారు చేయడం వల్లనే ఎంగిలి పూల బతుకమ్మ అని పేరు వచ్చిందని చెప్పుకుంటారు.తొలి రోజు వేడుకల్లో నువ్వులు, నూకలు, బియ్యంపిండితో తయారు చేసిన వంటలను గౌరమ్మకి నైవేద్యంగా పెడతారు.ఇలా మొదటి రోజు బతుకమ్మను పూజించడం వల్ల మంచి జరుగుతుందని ప్రజల నమ్మకం.

# తెలంగాణ సంస్కృతికి చిహ్నాం బతుకమ్మ

**సూర్య జిగిత్యాల ప్రతినిధి**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ చిహ్నాంగా నిలుస్తుందని ప్రముఖ దంత వైద్యురాలు సిహెచ్ సృజన అన్నారు. ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణం లోని గ్రావిటి హైస్కూల్లో వైద్యులు, మహిళలు ఆదివారం తెలంగాణ ప్రత్యేకతను ప్రతిబింబించే ఈ పూల పండుగలో వైద్యులు, మహిళలు ఉత్సాహంగా ఆడి, పాడి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సృజన మాట్లాడుతూ ప్రకృతి ఆరాధించే ఈ బతుకమ్మలో ఒక్కొక్క పువ్వు పేర్చి ఎలా కలుపుతామో మహిళలందరు అలానే కలిసి ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. బతుకమ్మ పండుగ స్త్రీల



ఆరాధన పండుగగా, ప్రకృతి సంపదను కాపాడే పండుగగా, తెలంగాణ సాంస్కృతిక చిహ్నాంగా నిలుస్తుందన్నారు. గౌరమ్మ పూజ ద్వారా మహిళల ఆధ్యాత్మిక శక్తి, కుటుంబ బంధాలు మరింత బలపడతాయని, తీరొక్క పువ్వులతో బతుకమ్మను అలంకరించడం ప్రకృతి పట్ల గల గౌరవానికి ప్రతీకని సృజన వివరించారు. బతుకమ్మ ప్రతి మహిళకు సంబంధించిన పండుగే కాకుండా సమాజాన్ని కలుపుకునే వేదిక అని, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడే ఉత్సవమని ఆమే పేర్కొన్నారు. వివిధ రకాల పూలతో అలంకరించిన బతుకమ్మలను ఒక చోట ఉంచి వాటి చుట్టు వలయాకారంలో తిరిగి ఆడుతూ సాంప్రదాయాన్ని ప్రతిబింబించారు. అనంతరం బతుకమ్మను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రావిటి స్కూల్ కరస్పాండెంట్ సంధ్య, వైద్యురాళ్లు స్వాతి, మమత, రమ్యకృష్ణ, కావ్య, దీక్షిత, వర్షరావు, ఎడమల లీనారెడ్డి, రజనీ, జ్యోతి, మౌనిక, నీలిమా, శాంతి, సంజన, వనిత, లావణ్య, అలేఖ్య, రవళి, లహరిక తదితరులు పాల్గొన్నారు.

## పండక్కి ఊరెళ్తున్నారా..?

**- అయితే ఈ జాగ్రత్తలు మీకోసమే - ఎస్సై పబ్బా కిరణ్ కుమార్**

**సూర్య మెట్‌పల్లి**




దసరా సెలవులు వచ్చాయి. క్రమంగా పట్టణ, మండలంలోని ప్రజలు ఊర్లలోకి  పయనమవుతున్నారు. ఇదే చోరులకు సరైన సమయం. నిర్మానుష్యంగా ఉన్న ప్రాంతాలలో చోరీలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయనే నేపథ్యంలో దొంగతనాల నివారణకు పోలీసు శాఖ ప్రత్యేక దృష్టిసారించింది. దసరా పండగ సందర్భంగా ఊరు వెళ్లాల్సి వస్తే మీ విలువైన బంగారం, వెండి ఆభరణాలు డబ్బును బ్యాంకు లాకర్లలో భద్రప రుచుకోవాలని మెట్‌పల్లి ఎస్సై పబ్బా.కిరణ్ కుమార్ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. ఇంటికి వచ్చి వెళ్లే దారులు, ఇంటి లోపల సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంతో పాటు, బయటకు వెళ్లే విషయాలు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేయొద్దని సూచించారు. ఉదయం రద్దీ పేపర్లు, ఖాళీ సంచులు పూల మొక్కలు, హర్ ఏక్ మాల్ వస్తువులను విక్రయించే వారిపై నిఘా పెట్టాలని. రాత్రిపూట అనుమానంగా సంచరించే వారిని ప్రశ్నించాలన్నారు. శివారు ప్రాంత కాలనీలలో తాళం వేసిన ఇండ్లను పగలు గుర్తించి రాత్రివేళ చోరీలకు పాల్పడుతారని పండగకు ఊరికి వెళ్లితే ఇరుగు పొరుగు వారిని ఇంటిని కనిపెట్టి ఉండమని చెప్పాలని వీలైనంత పక్క ప్రణాళిక వేసుకోవాలన్నారు. ఒకవేళ ఊరికి వెళ్లినా సరే పక్కింటి వారి ద్వారా తమ ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవడం మంచిదని విలువైన వస్తువులను పక్కింటి వారికి ఇచ్చి వెళ్లకూడదని సూచించారు. ఊరు వెళ్లేటప్పుడు ఖరీదైన వస్తువులు బ్యాంక్ లాకర్లో పెట్టుకోవడం మంచిదని. తాళం వేసి ఊరు వెళ్లే ముందు మీ సమీప పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని కోరారు. పోలీస్‌లకు అనుమానితుల సమాచారం అందించి దొంగతనాల నివారణకు సహకరించాలన్నారు. ప్రత్యేకంగా మీ చుట్టుపక్కల వారి ల్యాండ్ ఫోన్ నెంబర్, సెల్ ఫోన్ నెంబర్లు మీ దగ్గర ఉంచుకోవాలి. ముఖ్యంగా మీరు ఊరికి వెళ్తున్న విషయం సోషల్ మీడియాలో పోస్ట్ చేయవద్దని పేర్కొన్నారు. ప్రయాణం పూర్తయ్యక, ఇంటికి వచ్చిన తర్వాత మాత్రమే ఫోటోలు, సమాచారం షేర్ చేసుకోవాలి. ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వదలుచుకునేవారు మీ సమీప పోలీస్ స్టేషన్‌లను సంప్ర దించాలి లేదా డయల్ 100ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.



## కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు...

**- నివాళులర్పించిన జువ్వాడి కృష్ణారావు**

**సూర్య కోరుట్ల టౌన్**



ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా కోరుట్ల పటణంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలితరం ఉద్యమకారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించారన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్,నాయకులు అన్నం అనిల్, ఎంబేరి నాగభూషణం,ఆడెపు మధు,రుద్ర శ్రీనివాస్,ముల్క ప్రసాద్, ధనుంజయ్,రమేష్,గడ్డం మధు,గుంటుక ప్రసాద్,శ్రీ వెంకటేశ్వర దేవాలయ అధ్యక్షులు ఎతిరాజం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు...

**సూర్య మెట్‌పల్లి**



స్వతంత్ర సమరయోధులు తెలంగాణ పోరాట నాయకుడు కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం పట్టణ అధ్యక్షుడు ద్యావనపెల్లి రాజారాం జాతీయ రహదారిపై గల లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని 24 పద్మశాలి కుల సంఘాల అధ్యక్ష, కార్యదర్శులతో పాటు సభ్యులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి

**సూర్య పెగడపల్లి**



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పార్టీ మండల అధ్యక్షులు లోకమల్లారెడ్డి అన్నారు. మండలంలోని ఎల్లాపూర్ గ్రామంలో ఆదివారం బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేస్తూ పార్టీ గెలుపును ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముద్దం మల్లేశం-అంజమ్మ,రంగు గంగాధర్ గౌడ్,పులి రాజేశం,మోదుంపల్లి రాజు, తిరుపతి,రంగు శ్రీనివాస్,వినోద్,కోరుకంటి రాజేశ్వరరావు,ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి,తిరుమణి నరసింహారెడ్డి, గంగాధర్,భాస్కర్ రెడ్డి,ఉప్పులంచ లక్ష్మణ్, రాచకొండ ఆనందం, నాగుల రాజశేఖర్ గౌడ్,వెల్మ సత్యనారాయణ రెడ్డి, చిన్నం తిరుపతి,కాసెట్టి వీరేశం,మడిగల తిరుపతి, గోలి సంజీవరెడ్డి, ఎల్కతుర్తి రవి,కనుకయ్య,అరుణ్,జానీ పాషా,మోదుంపల్లి మల్లేశం, కోటలక్ష్మణ్, పెద్దిరాజేందర్,వెంకటేశం,స్వామి,ఆంజనేయులు,ఉదయ్,ఎస్లమొద్దీన్,చుక్క రెడ్డి, కనుకయ్య,అంజి,రాజు తదితరులు పాల్గొన్నారు.

## 22 నుండి టాస్ పరీక్షలు

**సూర్య మల్లాపూర్**

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ(టాస్) ఆధ్వర్యంలో నిర్వహించే టెన్త్, ఇంటర్ పరీక్షలు సెప్టెంబరు 22 నుంచి 28వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి తెలిపారు. పరీక్షలు రెండు సెషన్‌లలో నిర్వహిస్తారని సబ్జెక్ట్‌ల వారిగా మొదటి సెషన్ ఉదయం 9గం. నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, రెండో సెషన్ మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరుగుతుందని పేర్కొన్నారు.

## చిత్రం.... వి... చిత్రం



జగిత్యాల జిల్లా కేంద్రంలోని గొల్లపల్లి రోడ్డు వైపు బైపాస్ చౌరస్తా వద్ద రోడ్డు మధ్యలో పెద్ద గుంత ఏర్పడి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. పోలీసులు ఈ గుంత వద్ద బారికేడ్ ఏర్పాటు చేసి చేతులు దులు పుకున్నారు. సంబంధిత అధికారులు ఇక్కడి గుంతను పూడ్చి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలి.

**ఐలేని రాజేశ్వర్ రెడ్డి**
**విద్యానగర్, జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని పురాణిపేట్‌లో ఎల్ జి రామ్ లాడ్జి వెనుకవైపు సందులో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. వాటి మల మూత్రాల తో ఈ ప్రాంతం దుర్గంధం వెద జల్లుతూ ఉండగా ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా ప్రజలు రోగాల భారిన పడుతున్నారు. పందులను ఇక్కడి నుండి తొలగించాలి.

**చీటీ నర్సింగరావు**
**పురాణిపేట్, జగిత్యాల**

## కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళ్లు

**సూర్య మల్లాపూర్**



స్వాతంత్ర్య సమరయోధుడు, మలి దశ తెలంగాణ ఉద్యమ కారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా పద్మశాలి మండల అధ్యక్షులు అయ్యోరి దశరతం ఆద్వర్యంలో మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సిరిపురం రవీందర్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ఎలాల జలపతి రెడ్డి, మండల బిజెపి అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్, సంబారి శంకర్, రుద్ర రమేష్,గంగరాజం, నర్సయ్య, రాజేశ్వర్, కోటగిరి ఆనంద్, నర్సరెడ్డి, రామ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ప్రత్యేక పల్లకి సేవ

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ఆదివారం ప్రత్యేక పల్లకి సేవ ఘనంగా నిర్వహంచారు. ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానునికి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది అని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమములో ఫౌండర్ & ఛైర్మెన్ వడ్లగట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస, మేనేజింగ్ ట్రస్ట్ గట్టు రాజెందర్, భారతాల రాజసాగర్, కోటగిరి శ్రీనివాస్, రాజేష్, సత్యనారాయణ-మాధవి, సత్య నారయణ, సురేష్, సుజాత, చైతన్య, భవాని, నిర్మల, అర్చకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



# ఓసీపీ–1 ప్రాజెక్ట్‌పై నీలినీడలు...

**- ఎన్విరాల్మెంట్ క్లియరెన్స్ కోసం ఎదురుచూపులు - 50 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ...12 లక్షల బొగ్గు నిల్వలు**
**- డిసెంబర్‌లో పూర్తి అవుతున్న నిల్వలు - ప్రారంభానికి రూ. 4.94 కోట్ల అడ్రియాల బ్రిడ్జి ఎదురుచూపులు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ–3 డివిజన్ ఓసీపీ–1 ప్రాజెక్ట్ ముందుకు సాగాలంటే ఎన్విరాల్మెంట్ క్లియరెన్స్(ఈసి) తప్పనిసరి. ఈ క్రమంలో ఈసి క్లియరెన్స్ కోసం ఎదురుచూపులు చూడవలసి వస్తుంది. ఓసీపీ–1, ఓసీపీ–2, అడ్రియాల గని, వకీల్ పల్లి గని, 10 గని లను కలుపుకొని సుమారు 4 వేల హెక్టార్ల పరిధితో "రామగుండం కోల్ మైన్"గా నామకరణం చేశారు. ఆర్.సి.ఎం మైన్ బౌండరీలతో కలుపుకొని డిజిఎంఎస్ కు దరఖాస్తు చేశారు. స్టాట్యూటరీ ఇబ్బందులు రాకుండా ఒక గని కింద బౌండరీ లు కేటాయించి ప్రతిపాదనలు పంపారు. దీంతో ఈ క్లియరెన్స్ రావాలంటే తప్పనిసరిగా ఈసి క్లియరెన్స్ రావాల్సి ఉంటుంది.

**- సాగు....తున్న ప్రతిపాదనలు**

ఓసీపీ–1 ప్రాజెక్ట్ ముందుకు సాగ...లంటే ముందుగా ఈసి అనుమతి కావాలి. దీని కొరకు ఆర్.సి.ఏం మైన్ పేరుతో యాజమాన్యం ప్రతిపాదనలు పంపింది. ఈ నెల 25వ తేదీన ఢిల్లీలో జరిగే ఎన్విరాల్మెంట్ అధికారుల సమావేశంలో డైరెక్టర్(పిపి) కొప్పుల వెంకటేశ్వర్లు, ఎన్విరాల్మెంట్ జీఎం సైదులు, తదితర అధికారులు పాల్గొంటారు. అక్కడ ఒకే అయితే, అక్టోబర్–15వ తేదీన మినిట్స్ పూర్తి అయితే, ఇక్కడ నుండి 45 రోజుల లోపు "పబ్లిక్ హియరింగ్" అయితే, నెల రోజుల తర్వాత ఈ.సి. క్లియరెన్స్ వచ్చే అవకాశం ఉంటుంది.

**- డిసెంబర్ కు బొగ్గు నిల్వలు పూర్తి**

ఓసీపీ–1 ప్రాజెక్ట్ లో ప్రస్తుతం 50 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ(మట్టి), 12 లక్షల టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయి. డిసెంబర్ నెలాఖరు వరకు బొగ్గు పూర్తిగా తీస్తారు. ఇప్పటి వరకు ఈసి క్లియరెన్స్ రాకపోతే ఏప్రిల్ వరకు మిగిలిపోయిన ఓబీ ని సింగరేణి భారీ వాహనాలతో తొలగిస్తారు.

**- ఈసీ క్లియరెన్స్ వస్తే...10వ గనిని కల్పివేస్తారు**

ఓసీపీ–1 లో ఈసి క్లియరెన్స్ వస్తే మూసివేసిన 10వ గనిని కల్పివేశారు. ఇందులో సుమారు 300 లక్షల టన్నుల బొగ్గు, 1500 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ(మట్టి) ఉంది. దీంతో ముందుగా 900 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీని తొలగించడానికి ప్రైవేట్ ఓబీ కాంట్రాక్టర్లకు పనులు అప్పగించాలని యాజమాన్యం నిర్ణయించిందని ఆర్జీ–3 జిఎం నరేంద్ర సుధాకరరావు తెలిపారు. 4 సంవత్సరాల ఓబీ టెండర్‌కు ప్రతిపాదనలు తయారయ్యే ఉండగా, ఈసీ క్లియరెన్స్ మూలంగా పనులు ముందుకు సాగే...అవకాశం లేదు.

**- నిర్మించిన అడ్రియాల బ్రిడ్జి కు గ్రహణం...!**

అడ్రియాల గని ఆవరణలో రూ.4.94 కోట్ల బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయ్యింది. అడ్రియాల గని ప్రక్కనే ఉన్న బొక్కల వాగుతో ప్రతి వర్షాకాలం ఉద్యోగులకు ఇబ్బందులు ఏర్పడతాయి. దీనికి తోడు బొక్కల వాగు కింద బొగ్గు నిల్వలు ఉన్నాయి. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేశారు. 9 పిల్లర్లతో భారీ బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయింది. ఇక ఈ బ్రిడ్జి ప్రారంభం కావాలంటే ఓసీపీ–1 ప్రాజెక్ట్ విస్తరణకు ఈసీ క్లియరెన్స్ తో వస్తే బొక్కల వాగును మరలిస్తే, బ్రిడ్జి కు మోక్షం లబిస్తుంది.

# దసరా సంబరాల ఏర్పాట్లను పరిశీలించిన శివారెడ్డి

**సూర్య-గోదావరిఖని**



పట్టణంలోని సింగరేణి జవహర్ లాల్ నెహ్రూ క్రీడా మైదానంలో జరగబోయే దసరా సంబరాలను సింగరేణి ఆర్జీ–1 ఏరియా జిఎం డి.లలిత్ కుమార్ తో కలిసి సినిమా యాక్టర్ శివారెడ్డి పరిశీలించారు. సింగరేణి సంస్థ, రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో రాబోయే దసరా పండుగను పురస్కరించుకొని రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ సూచన మేరకు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ రాబోయే దసరా సంబురాలను అంబారాన్ని అంటే విధంగా ఘనంగా జరుపుకోవడానికి అన్ని రకాల ప్రణాళికలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగముగా హైదరాబాదు నుండి ప్రత్యేకంగా శివారెడ్డి ఏర్పాట్లను పరిశీలించేందుకు రావడం జరిగిందని తెలిపారు. సినిమా యాక్టర్ శివారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ చొరవతో రాబోయే దసరా ఉత్సవాలు అంబరాన్ని అంటే విధంగా భారీ ఎత్తున నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రావణ సుర దహనం, మిరిమిట్లు గొలిపే లైటింగ్, క్రాకర్స్, సినిమా పాటలు, పలువురు నటులు, యాంకర్స్ తో భారీ టీం రాబోతున్నట్లు చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి మడత రమేష్, సిఐ ఏ.ఇంద్రసేనారెడ్డి, డిజియం సివిల్ వరప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మహంకాళి స్వామి, దీటి బాలరాజు, పొలసాని శ్రీనివాస్, పెద్దెల్లి ప్రకాష్, లింగస్వామి, ముస్తాఫా, గట్ల రేమేష్, సన్నీ, అల్లి శంకర్, సాయి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

**సూర్య - సుల్తానాబాద్**



తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే పూల పండుగ ఎంగిలిపూల బతుకమ్మ పండుగను మండలంలోని మహిళలు, చిన్నారులు ఘనంగా జరుపుకున్నారు. పూలతో దేవుళ్ళను పూజించే సంస్కృతినీ తెలంగాణ ఆడపడుచులు బతుకమ్మను ఆరాధిస్తారు. తీరొక్క పూలతో రంగు రంగులతో అలంకరించిన బతుకమ్మలను పేర్చి లక్ష్మీదేవి గౌరమ్మను పూజించి ఆడుతూ పాడారు. మహిళలు, చిన్నారులు డిజే పాటలతో, కొలాటాలతో ఆడుతూ పాడుతూ ఉల్లాసంగా బతుకమ్మ పండుగ జరుపుకున్నారు. బతుకమ్మలను నెత్తిన ఎత్తుకున్న చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పట్టణంలోని 10వ వార్డు గాంధీనగర్ లో కాంగ్రెస్ నాయకులు, మాజీ వార్డు సభ్యులు మేడి విజయ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు తరలి వచ్చి బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం స్థానిక గాంధీనగర్ కుంటలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

## విశ్వకర్మ సంక్షేమ సంఘ భవనానికి నిధులు మంజూరు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామపంచాయితీలో శ్రీ విరాట్ విశ్వకర్మ సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి రూ.5లక్షల నిధులు మంజూరు అయ్యాయని విశ్వకర్మ సంక్షేమ సంఘం అధ్యక్షులు ధరణి మణికంఠ ఆదివారం తెలిపారు. విశ్వకర్మ సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాల్సిందిగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, మాజీ జెడ్పిటిసి గోపగోని సారయ్య గౌడ్‌లకు విన్నవించగా, వారు వెంటనే స్పందించి నూతన భవన నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేశారని మణికంఠ తెలిపారు. పనులు ప్రారంభమైన అనంతరం ఈ భవన నిర్మాణానికి మరో 5లక్షల రూపాయలు మంజూరు చేయిస్తానని గోపగాని సారయ్య గౌడ్ హామీ ఇచ్చారని మణికంఠ తెలిపారు. అడగ్గానే విశ్వకర్మ సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే విజయరమణారావు, సారయ్య గౌడ్లకు కృత జ్ఞతలు తెలియజేశారు. ఆయన వెంట విశ్వకర్మ సంక్షేమ సంఘం ఉపాధ్య క్షులు రంగు సదానందాచారి, ప్రధాన కార్యదర్శి పోలోజు శ్రీనివాసాచారి, సహకార కార్యదర్శి శ్రీరామోజు వెంకటేశ్వర్లు, కార్యదర్శి సేపూరి కనకా చారి, కోశాధికారి రావుల సంపత్, గౌరవ సలహాదారు బొజ్జ వెంకటేశ్వర్లు, ధరణి బిక్షపతిచారి, సభ్యులు గడ్డం వెంకటేశ్వర్లు సేపూరి రవీంద్రచారి, సేపూరి సుమన్, కందుకూరి రాజన్న కందుకూరి రవి, మునిగంటి దేవేందర్, రంగు నారాయణ తదితరులు ఉన్నారు.

## ప్రమాదకరంగా రహదారి

**సూర్య, మంథని రూరల్**



మంథని మండలంలోని చిన్నఓదాల రహదారి అధ్వానంగా మారింది.గుంతల మయంతో ప్రమాదకరంగా ఉంది.నిత్యం వాహనాలు ప్రయాణించే మార్గంలో ఇలా పరిస్థితి నెలకొంది.దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## నేటి నుండి ఈజిఎస్ సామాజిక తనిఖీ గ్రామసభలు

**సూర్య - పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి మండలంలోని గ్రామాల్లో ఈనెల 22 సోమవారం నుండి ఈజిఎస్ సామాజిక తనిఖీ గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ శ్రీనివాస్, ఏపీఓ రమేష్ బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 22న ముత్తారం, 23న రాఘవపూర్, కొత్తపల్లి, బోజన్నపేట, చీకురాయి, మూలసాల, పాలితం, అప్పన్నపేట, కాసులపల్లి, కుర్మపల్లి, అందుగులపల్లి, మారెడుగొండ, రాగినేడు, గౌరెడ్డిపేట, పెద్దబొంకూర్, 26న సబ్బితం, బ్రాహ్మణపల్లి, తుర్కలమద్దికుంట, నిమ్మణపల్లి, గుఱ్ఱాంపల్లి, రంగాపూర్, నిట్టూర్, కనగర్తి, గోపయ్యపల్లి, హనుమంతునిపేట, దేవునిపల్లి, పెద్దకల్వల,రాంపల్లి, కాపులపల్లి, బొంపెల్లి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామసభలు పర్యవేక్షణ కోసం పరిశీలకులను నియమించారు.

## గాయత్రి విద్యానికేతన్‌లో పోషకులకు ఉచిత వైద్య శిబిరం

**సూర్య - పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఫార్చ్యూన్ మెడికేర్, విరాజ్, శరత్ మాక్స్ విజన్ ఆసుపత్రుల వైద్యులచే నేడు 22న సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు గాయత్రి విద్యానికేతన్ లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో గుండె స్కానింగ్ 2డి ఎకో, బిపి, ఈసిజి, షుగర్ పరీక్షలు, కంప్యూటర్ ఆధారిత కంటి పరీక్షలు, దంత పరీక్షలు ఉచితంగా చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సదవకాశాన్ని గాయత్రి విద్యా సంస్థల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఇతరులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జిల్లా స్థాయి అటల పోటీలలో ప్రతిభ కనబరిచిన ధూళికట్ట విద్యార్థులు

**సూర్య ఎలిగేడు**



మండలంలోని ధూళికట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు చదువుతో పాటు ఆటలపోటీలతో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ నెల 19, 20 తేదీలలో సుల్తానాబాద్‌లో పాఠశాల క్రీడా సమాఖ్య (ఎస్ జి ఎఫ్ ఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఆటలపో టీలలో ధూళికట్ట హై స్కూల్ విద్యార్థులైన 9వ తరగతి విద్యార్థి జల్లి నాగ చైతన్య (ముప్పిరి తొట)అండర్ 14 విభాగంలో ఉమ్మడి జిల్లా స్థాయి వాలీ బాల్ పోటీలకు ఎంపికైనారు. అండర్ 14 విభాగంలో ఎస్ సిద్ధార్థ 8వ తరగతి విద్యార్థి కబడ్డీలో ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కబడ్డారు. ఈ విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభకు కారణమైన వి. శ్రీకాంత్ ఫిజికల్ డైరెక్టర్‌ను విద్యార్థులను పాఠశాల హెచ్ఎం బిజిలి సదయ్య, సంబందించిన ఉపాధ్యాయబృందం పలువురు గ్రామస్థులు అభినందించారు.

## భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పల్లె సదానందం

**సూర్య - పెద్దపల్లి రూరల్**



పెద్దపెల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శిగా పల్లె సదానందం నియామకామయ్యారు. ఈ సందర్భంగా బిజెపి జాతీయ కౌన్సిల్ నెంబర్ మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, పెద్దపల్లి బిజెపి జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డికి సదానందం కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 13 వ వర్ధంతి వేడుకలు

**సూర్య కోరుట్ల టౌన్**

కోరుట్ల పట్టణంలో ఆదివారం స్వర్గీయ కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహ కమిటీ అధ్యక్షులు ముల్క ప్రసాద్ అధ్యక్షతన కొండా లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు,విగ్రహ కమిటీ చైర్మన్,జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ..ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్రం కోసం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కొరకు అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్,మాజీ మున్సిపల్ చైర్మన్ అన్నం అనిల్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం,ఆడెపు మధు,పద్మశాలి సంఘం అధ్యక్షులు గుంటుక ప్రసాద్,శివ మార్కండేయ దేవాలయ చైర్మన్ జిల్లా ధనుంజయ్,పద్మశాలి



సంఘ రాష్ట్ర నాయకులు గడ్డం మధు,గుడ్ల మనోహర్,జక్కుల జగదీశ్వర్,గుండెటి రాజశేఖర్, పద్మశాలి యువత అధ్యక్షుడు జక్కుల ప్రవీణ్, బిజెపి పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్,బిజెపి నాయకులు సుదవేణి మహేష్,పోతుగంటి శ్రీనివాస్,మాసం ప్రసాద్,ఓం ప్రకాష్,సిపిఐ రాష్ట్ర నాయకులు చెన్న విశ్వనాథం,సుతారి రాములు, పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు కటకం వినయ్, ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్,సహాయ కార్యదర్శి గోసికొండ కుమారస్వామి,కోశాధికారి అందె రాజ్ కుమార్,విగ్రహా కమిటీ ఉపాధ్యక్షులు ఎక్కల్ దేవి నవీన్,ప్రధాన కార్యదర్శి కస్తూరి రమేష్,సహాయ కార్యదర్శి ఏంబేరి సత్యనారాయణ,కోశాధికారి మార్త సతీష్,వయోవృద్ధుల సంఘం అధ్యక్షులు ఎక్కలదేవి గంగాధర్,గాజెంగి లక్ష్మీపతి,వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ యతిరాజాం నర్సయ్య,డైరెక్టర్లు కటుకం దివాకర్, గోపాల్,పద్మశాలి సంఘం మాజీ ప్రధాన కార్యద ర్శి కైరంకొండ రాజగంగాధర్,మాజీ కోశాధికారి అందే రమేష్,కోటి నవదుర్గ దేవాలయ మాజీ చైర్మన్ కటుకం జగదీశ్వర్,అడ్వకేట్స్ గోనె రాజేష్ ఖన్నా,అల్లె రాము,పద్మశాలి సంఘ డైరెక్టర్ ఎక్కల్ దేవి రామచంద్రం,పద్మశాలి యువత ఉపాధ్యక్షుడు బండి సురేష్ ప్రధాన కార్యదర్శి చింతకింది ప్రేమ్,క్యాషియర్ రుద్ర విగ్నేష్,డైరెక్టర్లు గాజంగి మహేష్,కస్తూరి కళాధర్,బైరి ఆనంద్,దేవాలయ డైరెక్టర్ సురేష్ ,పద్మశాలి సంఘ సీనియర్ నాయకులు మాజీ ఎంపీడీవో కటకం ప్రభు, గడ్డం రాజేంద్రప్రసాద్ ,మిట్టపల్లి రమేష్,ఎక్కల్ దేవి సురేందర్,భీమనాతి రాధా కిషన్,ఎడెల్లి శంకర్, చిలుక శ్రీనివాస్,గాజేంగి రాజారాం, యువజన నాయకులు గుంటుక ప్రశాంత్, పాల్గొన్నారు.

## సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలో ఘనంగా పితృ అమావాస్య అన్నప్రసాద వితరణ

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలో పితృ అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని బస్టాండ్ సమీపంలో అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించా రు. కార్యక్రమానికి ముందు గోపూజ, అన్నపూర్ణ మాత పూజలు నిర్వహించిన అనంతరం అన్నప్రసాద వితరణ ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమారు 1000 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ ఏర్పాటు జరిగింది. ఈ కార్య క్రమంలో ప్రత్యేకతగా,పర్యావరణ హిత దృక్పథంతో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తి గా నివారించి స్టీల్ ప్లేట్లు,గ్లాసులు వాడటం జరిగింది. కార్యక్రమం విజయ వంతం కావడానికి సుమారు 400 పై చిలుకు సభ్యులు సమిష్టిగా సహకరి ంచారు. నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతీ అమావాస్య రోజున పట్టణంలోని వివిధ కూడళ్లలో ఈ అన్నప్రసాద వితరణ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని నిర్వాహకులు "ఈ సత్కార్యం ద్వారా పితృదేవతల అనుగ్రహం లభించి,సమాజంలో శాంతి,సౌభ్రాతృత్వం మరింత విస్తరించాలని ఆకాంక్షిస్తున్నాం" అని పేర్కొన్నారు. "అన్నదానం మహాదానం"అనే సూత్రాన్ని ఆచరణలోపెడుతూ,భక్తి,సేవాభావం,పర్యావరణ పరిరక్షణల సమ్మిళితంగా ఈ కార్యక్రమం కోరుట్ల పట్టణంలో ఆదర్శప్రాయ ంగా నిలిచింది.

## యువత సరైన మార్గంలో ప్రయాణించాలి

**- కే.ఎల్. సంస్థల అధినేత కొండ లక్ష్మణ్**

**సూర్య జగిత్యాల**



డ్రగ్స్ కు వ్యతిరేకంగా జే పి ఎల్ (జగిత్యాల ప్రీమియర్ లీగ్) క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు కే ఎల్ ఇండస్ట్రీస్ అధినేత కొండ లక్ష్మణ్ తెలిపారు. టోర్నమెంట్లో పాల్గొంటున్న పాల్గొంటున్న స్ట్రీట్ బాయ్స్ టీం కు స్పాన్సర్ గా వ్యవహరిస్తున్న కే . ఎల్. సంస్థల అధినేత కొండ లక్ష్మణ్ మాట్లాడుతూ యువత చెడుదోవన వెళ్లకుండా సరైన మార్గంలో ప్రయాణించాలని అన్నారు. సమాజంలో యువత అవసరం ఎంతో ఉందని వారు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేసి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని క్రీడల లో పాల్గొనడం వలన శారీరక దృఢత్వము మానసిక ఉల్లాసం లభిస్తుందని అన్నారు.

## ఆర్ఎస్ఎస్ మత సంస్థ కాదు. దేశ సాంస్కృతిక జీవం

**- ప్రాంత కార్యకారిని సభ్యులు బూర్ల దక్షిణ మూర్తి**

**సూర్య మెట్‌పల్లి**



ఆర్ఎస్ఎస్ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మత సంస్థ కాదని భారత దేశ సాంస్కృతిక జీవనం అని దేశ ఐక్యత కోసం 1925 సంవత్సరంలో దసరా పండుగ రోజున డాక్టర్ హెడ్గేవర్ ఈ సంస్థను స్థాపించాడని అప్పటి నుండి ఈ సంస్థ ద్వారా దేశ రక్షణకు ఎందరో స్వయం సేవకులు తీర్చిదిద్దబడ్డారని ఆర్ఎస్ఎస్ ప్రాంత కార్యకారిని సభ్యులు బూర్ల దక్షిణ మూర్తి అన్నారు. వివేకానంద బస్తి (కళానగర్, రాంనగర్, ఆదర్శ నగర్) ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో నిర్వహించిన ఆర్ఎస్ఎస్ శతాబ్ది దసరా ఉత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన సంఘ్ ను ఉద్దేశించి మాట్లాడారు. సంఘ్ ద్వారా దేశంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు ఆయన వివరించారు. 1976 ఎమర్జెన్సీ సమయ ంలో పట్టణంలోని కొత్త బస్టాండ్ లో చిట్యాల బాలయ్య సంఘ్ ను ప్రారంభించారని గుర్తు చేశారు. 108 మంది స్వయం సేవకులు గణవేష్ (ఆర్ఎస్ఎస్ డ్రెస్) తో ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్ర మంలో డా.వెంకటేశ్వర్లు,వివేకానంద బస్తీ ప్రముఖ్ పోతు లక్ష్మణ్, ప్రాంత సహ సద్భావన ప్రముఖ్ గోనె భూమయ్య, జిల్లా కార్యవాహ గోల్కొండ నాగరాజు,నగర కార్యవాహ మామిడాల శివ కళ్యాణ్,జిల్లా వ్యవస్థ ప్రముఖ్ వీర్ల వెంకటేశ్వర్లు,పాలోజీ మహేష్ చారి,చిట్యాల శ్రవణ్ కుమార్ ఆర్య,మంగ అరుణ్, బెజ్జారపు మురళి,గుర్రాల ప్రేమ్ కుమార్, విక్రమ్, ఎనగందుల హనుమాన్లు, పొహార్ తుకారం తదితర స్వయం సేవకులు పాల్గొన్నారు..

## పల్లెల్లో ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు


**సూర్య రామడుగు**



ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ఆదివారం పెద్ద అమావాస్య రోజు ఘనంగా ప్రారంభమయ్యాయి. మండలకేంద్రంతో పాటు గుండి గోపాలరావు పేట కోరుటపల్లి వెదిర వెలిచాల దేశరాజు పల్లి తో పాటు అన్ని గ్రామాలలో పల్లెల్లో బతుకమ్మ వేడుకలను మహిళలు యువతులు రంగు రంగుల పూలతో బతుకమ్మల పేర్చి గ్రామాలలో వీధి వీధిన ఆడి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. బతుకమ్మ పాటలను డీజే సాంగ్స్ తో స్టెప్పులేసి గంతులేశారు. కోరుటపల్లి గ్రామంలో మాజీ ఎంపీపీ కలిగేటి కవిత తోపాటు గ్రామ మహిళలంతా ఒకే రకమైన చీరలతో బతుకమ్మ ఆటను ఆడి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. బతుకమ్మ ఆడిన అనంతరం ఆయా గ్రామాలలో చెరువులు కుంటలు కాలువలలో బతుకమ్మను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు యువతులు పెద్ద ఎత్తున పాల్గొని సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు

**సూర్య పెగడపల్లి**



స్వాతంత్ర్య సమరయోధుడు, మలి దశ తెలంగాణ ఉద్యమ కారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు ఆదివారంమండలం కేంద్రంతో పాటు సుద్దపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం లక్ష్మణ్ బాపూ జీ చేసిన పోరాటాలను, త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు గాజుల గంగ మల్లేశం, చేనేత ఐక్య వేదిక మండల అధ్యక్షుడు ఎలగొండ వెంకట రమణ, మండల ప్రధాన కార్యదర్శి అందే వెంకటేశం, క్యాషియర్ బోగ గోపి, మండల కార్యదర్శి గంగాధర్, గాలిపల్లి సత్తయ్య, పద్మశాలి పెగడపల్లి టౌన్ అధ్యక్షులు గాజుల నర్సయ్య, కమటం మల్లయ్య, గంట్యాల లింగయ్య, నాయకులు, జిల్లా పోపా కార్యదర్శి కట్ల రమేష్, గుర్రం సాగర్, గుర్రం తిరుపతి, కొప్పుల కుమార్, లైశెట్టి శంకరయ్య, గంట్యాల వెంకటేష్, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మహిళా మోర్చా నాయకురాలు ఆధ్వర్యంలో చిత్రలేఖన పోటీలు

**సూర్య జగిత్యాల టౌన్**



ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా బిజెపి చేపట్టిన సేవాపక్షం-2025 లో భాగంగా తెలంగాణ బిజెపి మహిళా మోర్చా నాయకురాలు, సేవా పక్వాడా జగిత్యాల పట్టణ ఇంచార్జి పిండేరు భానుప్రియ ఆధ్వర్యంలో స్థానిక నారాయణ స్కూల్ లో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు చిత్రలేఖన పోటీల్లో పాల్గొని దేశంపై తమ ప్రేమను, దేశభక్తిని చాటుకు న్నారు. నారాయణ స్కూల్ విద్యార్థిని లింగ హర్షిని గీసిన నరేంద్ర మోడీ చిత్రపటం ఆకర్షణీయంగా నిలిచింది. బిజెపి నాయకులు హర్షినికి మొదటి బహుమతి ప్రకటించడంతో పాటు స్కూల్ యాజమాన్యాన్ని, విద్యార్థిని లింగ హర్షిని, ఆమె తల్లిదండ్రు లను అభినందించారు. అనంతరం పోటీల్లో పాల్గొ న్న విద్యార్థులకు బిజెపి నాయకులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవాపక్షం జిల్లా కన్వీనర్ రాగిళ్ల సత్యనారాయణ, భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, ప్రధాన కార్యదర్శి ఆముద రాజు, బిజెపి సోషల్ మీడియా ఇన్చార్జ్ సురేష్, బిజెపి జిల్లా కార్యదర్శి సాం బరి కళావతి, జిల్లా కోశాధికారి దశరథ రెడ్డి, పట్టణ నాయకులు భానుప్రియ, మధు రిమ, రాజేందర్, రాజన్న తదితర నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాపూజీ వర్ధంతి


**సూర్య మెట్‌పల్లి**



స్వతంత్ర సమరయోధులు తెలంగాణ పోరాట యోధుడు కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఆదివారం పట్టణంలోని జాతీయ రహదారిపై బాపూజీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించి వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజి రెడ్డి, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్, ముఖీం, జాకిర్, రాజారెడ్డి, మహేందర్, తాండ్ర నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## దుర్గ దేవి నవరాత్రులు ఉత్సవాలు ప్రారంభం

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండలంలోని సుల్తాన్ పూర్ గ్రామంలో గణేష్ నగర్ నవరాత్రులు ఉత్సవాలు ఘనంగా ప్రారంభించారు. అమ్మవారి ప్రతిమ ప్రతిష్ట కార్యక్రమానికి నిర్వహించారు. భవాని మాల భక్తులు దీక్ష స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలం లోని అన్ని గ్రామాల్లో శనివారం మహిళలు ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పురాణ హితిహాసాల పాటల తో, బతుకమ్మ పాటలు పాడుతూ ఆడారు. ఆదివారం తో మొదలైన బతుకమ్మ సంబరాలు తొమ్మిది రోజులతో ముగుస్తుంది.

# నగునూర్ దుర్గాభవానీ ఆలయంలో నవరాత్రోత్సవాలు

**- విద్యుద్దీపాల కాంతుల్లో దుర్గాభవానీ ఆలయం - ఆలయంలో కొలువైఉన్న దుర్గాభవానీ అమ్మవారు**
**- నవరాత్రోత్సవాల కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటి బాధ్యులు**

**సూర్య కరీంనగర్**

త్రిమూర్తులకు శక్తి ప్రదాత. త్రిలోకేశ్వరి సకలాభీష్ట ప్రదాయిని శ్రీదుర్గాభవానీ శరన్నవరాత్రోత్సవాలు కరీంనగర్ నగునూర్‌లోని శ్రీ దుర్గాభవానీ ఆలయంలో సోమవారం నుండి అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్ తెలిపారు. ఆదివారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దక్షిణామ్నాయ శృంగేరీ శారదా పీఠం ఆధ్వర్యంలో కొనసాగుతున్న పరివార సమేత శ్రీ దుర్గాభవానీ ఆలయంలో నిర్వహిస్తున్న నవరాత్రులలో భాగంగా 22 సోమవారం ఉదయం గురు వందనం, గోపూజ, పుణ్యాహవాచనం, గ్రహారాధన, కలశస్థాపన, చండీపారాయణ చతుష్ష్యుపచారపూజ, చండీహెూమం, మంగళహారతి, కన్యాసువాసినీ పూజలు జరుగుతాయని ఆయన తెలిపారు. ఆమ్మవారు బ్రహ్మీ అలంకరణలో హంస వాహనంపై భక్తులకు దర్శనమిస్తారని ఆయన వివరించారు. సాయంత్రం బతుకమ్మ, పల్లకీ సేవ, కోలాటం, రాజోప చార పూజలు జరుగుతాయని ఆయన తెలిపారు. ఈ ఉత్సావాలలో భాగంగా ప్రతి రోజు ఉదయం సాయంత్రం గంగా హారతి ఉంటుందన్నారు. 23న మహేశ్వరీ



అలంకరణలో నంది వాహనంతో, 24న కౌమరీ అలంకరణలో నెమిలి వాహనంతో, 25న వైష్టనీ అలంకరణలో గరుడ వాహనంతో, 26న లలిత త్రిపుర సుందరిగా హంస వాహనంతో, 27న ఇంద్రాణి అలంకరణలో గజ వాహనంతో, 28న రాజరాజేశ్వరి అలంకరణలో, 29న సరస్వతీ అలంకరణలో హంస వాహనంతో, 30న దుర్గా అలంకరణలో సింహవాహనంతో, 1న అన్నపూర్ణ అలంకరణలో, 2న గురువారం విజయలక్ష్మి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారని ఆయన పెర్కొన్నారు, చండీహెూమం మహాపూర్ణాహుతి , సాయంత్రం దసరా వేడుకలు, జమ్మిపూజ, రాంలీల కార్యక్రమాలు జరుగుతాయని. 3వ తేదీ శుక్రవారం అర్ధనారీశ్వర అలంకరణలో నంది, సింహ వాహనలతో అమ్మవారు దర్శనమిస్తారని, ఉదయం 11 గంటలకు దుర్గాభవానీ సందరేశ్వరుల పట్టాభిషేకం, రథోత్సవం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ కమిటి బాధ్యులు వేములవాడ ద్రోణాచారి, నీరుమల్ల తిరుపతి, రాచమల్ల ప్రసాద్, పల్లెర్ల శ్రీనివాస్, తొడుపునూరి వేణుగోపాల్, రాచమల్ల రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.



# భక్తిశ్రద్ధలతో బతుకమ్మ వేడుకలు ప్రారంభం...

**- గ్రామ గ్రామాన పండుగ వాతావరణం**

**సూర్య, హుజురాబాద్**

తెలంగాణ పల్లెల్లో మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో, సంతోషాలతో ప్రతిష్టాత్మకంగా జరుపుకునే బతుకమ్మ పండుగ వేడుకలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. బతుకమ్మ పండుగ మొదటి రోజున ఎంగిలిపూల బతుకమ్మగా జరుపుకోవడం అనావాయితీ. ఎంగిలిపూల బతుకమ్మ పండుగ సందర్భంగా హుజురాబాద్ పట్టణంలో మహిళలు సాయంత్రం బతుకమ్మలను తలపై పెట్టుకుని పట్టణంలోని శివాలయం వద్దకు చేరుకున్నారు.





అక్కడ బతుకమ్మల చుట్టూ బతుకమ్మ.... బతుకమ్మ.... ఉయ్యాలో.... బంగారు బతుకమ్మ ఉయ్యాలో... అంటూ లయబద్ధంగా చేతులతో కొడుతూ పాటలు పాడుతూ ఆడుకున్నారు. అనంతరం గౌరమ్మ తల్లిని తమ కుటుంబాన్ని, మాంగల్యాన్ని చల్లగా చూడాలని దుర్గాదేవిని వేడుకున్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా హుజురాబాద్ పట్టణంలో మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య బతుకమ్మల కోసం ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. హుజురాబాద్ మున్సిపల్ పరిధిలో 30 ప్రాంతాల వద్ద మహిళ లు బతుకమ్మలు ఆడుకోవడానికి తగిన ఏర్పాట్లను చేశారు. శివాలయం వద్ద



రంగురంగుల విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. విద్యానగర్ లో, సిద్ధార్థ నగర్ లో బతుకమ్మల కోసం ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లను హుజురాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్ ఆధ్వర్యంలో జరిపారు.

## నగర కాంగ్రెస్ కార్యాలయంలోని హెల్ప్ డెస్క్ ద్వారా పలు సమస్యలు పరిష్కారం అవుతున్నాయి

**- నగరంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోండి**
**- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**
**- సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన సుడా చైర్మన్**

**సూర్య కరీంనగర్**



వివిధ అనారోగ్య కారణాలతో ఆసుపత్రులలో చికిత్స పొందిన నిరుపేదలకు సిఎంఆర్ఎఫ్ ఆపద్బంధుగా ఉపయోగపడుతుందని సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.నగర కాంగ్రెస్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ పలు సమస్యల పరిష్కారానికి వేదిక అయ్యిందని సిఎం రిలీఫ్ ఫండ్‌తో పాటు ఇతర సమస్యల పరిష్కారానికి లబ్ధి దారులు కార్యాలయానికి వస్తున్నారని అన్ని సమస్యలకు పరిష్కారం చూపిస్తున్నామని నరేందర్ రెడ్డి అన్నారు. 38 మందికి దాదాపు 15 లక్షల రూపాయల విలువైన చెక్కులు నరేందర్ రెడ్డి అందజేశారు.

## చింతకుంట స్మశానవాటికలో వినాయక విగ్రహాలు, చెత్త

**- గ్రామస్తుల ఆగ్రహం**

**సూర్య కరీంనగర్**



చింతకుంట స్మశానవాటికలో హిందూ మనో భావాలను దెబ్బతీసేలా నిమగ్నమైన వినాయక విగ్రహాలను పడేయడంతో పాటు, చెత్తను డంపింగ్ చేయడం గ్రామస్తుల్లో ఆగ్రహం రేపింది. ఇది హిందువుల అవమానమని గ్రామస్థులు పేర్కొన్నారు.భూక్య తిరుపతి నాయక్, గుర్రాల జయప్రకాశ్ రెడ్డి, పెరుమళ్ళ కమల్ గౌడ్, లుక్కా విజయ్, పెరుమళ్ళ శ్యాం, వెంకట చారి, సాగర్ రెడ్డి, బత్తిని సందీప్ తదితరులు స్థలాన్ని పరిశీలించి, కాంట్రాక్టర్–మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని, విగ్రహాలను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు.లేకపోతే మంగళవారం ఎస్ ఆర్ఎస్పీ కెనాల్ వద్ద ఆందో ళన చేపడతామని హెచ్చరించారు. అలాగే గ్రామం మున్సిపల్ పరిధిలో విలీనమైన తర్వాత సక్రమమైన లైటింగ్, శానిటేషన్ లేక ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్, కమిషనర్ తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

## కరీంనగర్ కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్చార్జ్ బాధ్యత బీసీలకే ఇవ్వాలి

**- బీసీ జేఏసీ నాయకులు**

**సూర్య కరీంనగర్**

కరీంనగర్‌లోని మైత్రి హెూటల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో బీసీ జేఏసీ నాయకులు కాంగ్రెస్ పార్టీని బీసీ డిక్లరేషన్ ప్రకారం బీసీలకు న్యాయం చేస్తూ, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ బాధ్యతలను బీసీలకే కేటాయించాలని డిమాండ్ చేశారు. అగ్రవర్ణాలకు ఇస్తే బీసీలకు అన్యాయం చేసినట్లవుతుందని, పురమల శ్రీనివాస్‌కు తిరిగి అవకాశం కల్పించాలని కోరారు.

# చిత్రం.... వి... చిత్రం



తిమ్మాపూర్ మండలం మహాత్మ నగర్ గ్రామ పంచాయతీ పరిధిలో రెండు నెలలుగా వీధిదీపాలు వెలుగక చీకట్లోనే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఫిర్యాదు చేసినా పరిష్కారం కాకపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పండుగ సీజన్‌లోనూ చీకట్లోనే వాసులు జీవించాల్సి రావడం ఆవేదన కలిగిస్తోంది.

**- మాశెట్టి శివకృష్ణ**
**మహాత్మానగర్ గ్రామం**
**తిమ్మాపూర్ మండలం**



వీణవంక మండలంలోని ఎల్బాక బస్టాండ్ ఆవరణంలో గత రెండు సంవత్సరాల నుండి సిసి కెమెరాలు ఉన్న నిరుపయోగంగా ఉన్నాయి గ్రామంలో మిగితాయి కూడా పని చేయడం లేదు తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి సీసీ కెమెరాలు ఉపయోగంలో తేవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు

**- పిల్లి యాదవ్,**
**ఎల్బాక గ్రామం**
**వీణవంక మండలం**



మల్లాపూర్ మండలం రేగుంట గ్రామంలో బీసి కాలనీలో కొద్దిపాటి వర్షానికే ఇళ్ల మధ్యలో నీళ్లు నిలిచి కుంటలను తలపిస్తున్నాయి. కాలనీ వాసులు జ్వరాల బారిన పడుతున్నాం సంబంధిత అధికారులు నీళ్లలో ఆయిల్ బాల్స్ వేసి చేతులు దులుపుకుంటున్నారు. నీరు నిల్వ వుండ కుండ చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాం

**- మహ్మద్ సాదుల్ల**
**రేగుంట గ్రామం, బీసి కాలనీ**



గంభీరావుపేట మండల కేంద్రం నుండి నర్మాలకు వెళ్లే దారిలో గంగమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌పై భారీ వర్షాలకు చింతచెట్టు పడడంతో, గ్రామపంచాయతీ అధికారులు చెట్టును తొలగించేందుకు జిమ్ పరికరాలు తొలగించి పక్కన పడేశారు. చింత చెట్టును సగం మాత్రమే తొలగించారు. మార్నింగ్ వాకర్స్ కొరకు చెట్టును పూర్తిగా తొలగించి, జిమ్ ను వినియోగంలోకి తీసుకువచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

**- కోడె రమేష్**
**గంభీరావుపేట**

## శ్రీ దుర్గాభవానీ అమ్మవారికి విశేష అభిషేకం, విశేష హారతులు

**సూర్య కరీంనగర్**



శ్రీ దుర్గాభవానీ అమ్మవారి నవరాత్రోత్సవాలలో భాగంగా కరీంనగర్ నగునూర్‌లోని పరివార సమేత శ్రీ దుర్గాభవానీ ఆలయంలోని అమ్మవారికి ప్రధానార్చకులు పవన కృష్ణ శర్మ ఆధ్వర్యం ఆదివారం విశేష అభిషేకం, విశేష ద్రవ్య ఫలపంచామృతాభిషేకం, విశేష హారతులు, ధ్వజారోహణ పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి బాధ్యులు వేములవాడ ద్రోణాచారి, నీరుమల్ల తిరుపతి, పల్లేర్ల శ్రీనివాస్, తొడుపునూరి వేణుగోపాల్, రాచమల్ల ప్రసాద్, శ్రీనివాస్, రమేష్, పడకంటి ప్రసాద్‌తోపాటు అమ్మవారి దీక్ష భక్తులు, సుహాసినీలు, భక్తులు పాల్గోన్నారు.

# కొండ లక్ష్మణ్ బాపూజీని తెలంగాణ జాతిపితగా గుర్తించాలి

## - మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**సూర్య, రాయికల్**

తెలంగాణ తొలి దశ ఉద్యమం నుండి పదవి కాంక్ష లేకుండా ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచిన కొండ లక్ష్మణ్ బాపూజీ పోరాటాన్ని పాఠ్యాంశంలో చేర్చడంతో పాటు తెలంగాణ జాతిపితగా గుర్తించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సూచించినట్లు మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. ఆదివారం రాయికల్ పట్టణంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత ప్రజలకు విముక్తి దొరకాలంటే ప్రత్యేక రాష్ట్రం తప్ప మరో దారి లేదనుకున్న బాపూజీ తెలంగాణ ఉద్యమానికి నాంది పలికారన్నారు. తొలి దశ తెలంగాణ ఉద్యమంలో బాపూజీది కీలక పాత్ర అని తెలంగాణ గౌరవం దెబ్బతిన్న ప్రతిసారి ఆయన తన నిరసన స్వరం వినిపించారని తెలిపారు. 90 ఏళ్ల వయస్సులో ఎముకలు కొరికే చలిలో ఢిల్లీలో దీక్ష చేశారని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే తన ధ్యేయమని చెప్పి మాటకు కట్టుబడి చివరి నిమిషం వరకు చిత్తశుద్ధితో ఉద్యమించారని గుర్తు చేసారు. నిజం వ్యతిరేక పోరాటం,



వెనుకబడిన కులాల ఉద్యమం, చేనేత సహకార ఉద్యమం, 1969 లో తొలి దశ తెలంగాణ ఉద్యమం లాంటి నాలుగు రకాల ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న ఉద్యమ స్ఫూర్తి ప్రదాత కొండ లక్ష్మణ్ బాపూజీ అని ఉద్ఘాటించారు. అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవడంలో ప్రధాన పాత్ర పోషించింది కొండ లక్ష్మణ్ బాపూజీ అని వివరించారు. కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర సమితి ఆరంభంలో ఉద్యమానికి మద్దతుగా కేంద్ర కార్యాలయం ఏర్పాటుకు కొండా లక్ష్మణ్ తన భవనాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు. బాపూజీ నికార్సైన గాంధీయవాది అని కాంగ్రెస్ రాజకీయాల్లో ఎదిగినప్పటికీ తెలంగాణ ఆకాంక్ష కోసం మంత్రి పదవిని లెక్క చేయలేదని నైజం స్టేట్ లో తెలంగాణ పద్మశాలి సంఘం స్థాపించి ఉద్యమించారని తెలిపారు. లి లిక్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న కొండా లక్ష్మణ్ బాపూజీ 1952 నాన్ ముల్కి ఆధీన ఉద్యమంలో పోరాటం చేశారన్నారు. ప్రాంతమా.. పదవ అంటే.. ప్రాంతానికే తన ప్రాధాన్యమని చాటిచెప్పిన గొప్ప మహోన్నత వ్యక్తి అన్నారు. గాంధీజీ మాదిరిగా శాంతియుత పోరాటంలో తెలంగాణ బాపూజీ గా గుర్తింపు పొందారని అందుకే కొండా లక్ష్మణ్ బాపూజీ మూడు తరాల వారికి వారధిగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాయికల్ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు భోగ రాజేశం, ఉపాధ్యక్షులు దాసరి గంగాధర్, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్, కోశాధికారి ఆడెపు నర్సయ్య, యువజన సంఘం అధ్యక్షులు సామల్ల సతీష్, పోపా సంఘం దాసరి రామ స్వామి, మండల బాధ్యులు గాజెంగి అశోక్, యువజన సంఘం ఉపాధ్యక్షులు సింగని సతీష్, ప్రధాన కార్యదర్శి ఆడెపు రాజీవ్, కోశాధికారి బొమ్మ కంటి నవీన్, మాజీ అధ్యక్షులు మ్యాకల కాంతారావు, ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, సంఘం సభ్యులు మ్యాకల రమేష్, వాసం దిలీప్, గుట్ట సత్యనారాయణ, భూమేశ్వర్, రాజేశం, మచ్చ శేఖర్, లక్ష్మీనారాయణ, మధు, సింగని శ్యాం, మాచర్ల మారుతి, ఆనందం, అశోక్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాలకు స్ఫూర్తి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్

## - టి.డబ్ల్యూ.జె.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఇమ్రాన్

**సూర్య, జగిత్యాల**

అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, సామాజిక న్యాయం, ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శాల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఇమ్రాన్ అన్నారు. జగిత్యాల జిల్లాలో కేంద్రంలో ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ స్మరణం కార్యక్రమానికి హాజరై డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలతో నివాళ్లు అర్పించి సేవలను స్మరించారు. అనంతరం ఇమ్రాన్ మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం రాయకుంటే పీడిత వర్గాలు అన్ని అడవుల్లో పశువుల కాపరులుగా మిగిలిపోయేవారని అన్నారు. భారత రాజ్యాంగంలో అంబేద్కర్ కల్పించిన హక్కులను సాధించుకొనుటకు ప్రతి ఒక్కరు అవగాహనా కలిగి ఉండాలన్నారు. అవగాహనతో పోరాడి హక్కులను సాధించుకోవాలన్నారు.



ప్రతి ఆదివారం ఇట్టి కార్యక్రమం చేస్తున్న నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేనేని రవీందర్ రావు మాట్లాడుతూ ప్రస్తుతం యువత చెడు మార్గంలో ప్రయాణిస్తూ విలువలు, ఆశయలు లేకుండా జీవితం కొనసాగించడం ఆందోళన కలిగించే అంశమన్నారు. ప్రతి ఆదివారం కుల మతాలకు, రాజకీయాలకు అతీతంగా నిర్విరమంగా కొనసాగుతున్న అంబేద్కర్ స్మరణం కార్యక్రమంలో పాల్గొని మహనీయులను కీర్తించాలని కోరారు. టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఆర్గనైసింగ్ సెక్రటరీ ఆముద లింగారెడ్డి మాట్లాడుతూ భారత సమాజంలో సామాజిక వివక్షత, మహిళా వివక్షత అనేక వివక్షతలు క్రోడికరించి మంచి రాజ్యాంగం అందించారని తెలిపారు. అంబేద్కర్ మహనీయుని సేవలు ప్రతి ఆదివారం స్మరించుకోవడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ద్యావర సంజీవరాజు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రేణిగుంట శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు రాగం రమేష్, కార్యవర్గ సభ్యులు ఎండి ఆజాం, గోపడి నరేందర్ రావు, మద్దెల నారాయణ, జిల్లా ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కాయతి శ్రీనివాస్, కంటె అంజయ్య, బరిసే కళావేదిక జిల్లా అధ్యక్షులు పులి గోవర్ధన్, ఆనంతుల కాంతారావు ఎడిటర్ తెలంగాణ శక్తి, తక్కళ్ల దేవయ్య ఎడిటర్ మట్టిపూలు, నల్ల సురేష్, చెనల్ల సుమన్, బొట్ల విజయ్ రతన్, సంకె మహేష్, దాసండ్ల కమలాకర్, లక్కం సురేష్, ఎండీ హకీమ్, మొహమ్మద్ షాహిద్ అలీ, నకుమల్ల నరేందర్, దుమాల గంగాధర్, కండ్లే హన్మంతు, మగ్రిపల్లి శ్రీనివాస్, ఎండి నయీమ్, ఎండీ అబ్దుల్లా, ఇతర అంబేద్కర్ వాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్ ప్రారంభమై 100 సంవత్సరాలు...

## - తెలంగాణ ప్రాంత కార్యకారిణి సభ్యులు బూర్ల దక్షిణామూర్తి

**సూర్య, కరీంనగర్**

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రారంభమై వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న శుభసందర్భంలో ఉన్నామని తెలంగాణ ప్రాంత కార్యకారిణి సభ్యులు బూర్ల దక్షిణామూర్తి అన్నారు. ఆదివారం రోజున అయోధ్యపురి మండలం గణేష్ నగర్ బస్తీ విజయదశమి ఉత్సవం కరీంనగర్‌లోని అతిథి బాంకెట్ హాల్లో జరిగింది. ఈ ఉత్సవ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన ఆదరణీయ బూర్ల దక్షిణామూర్తి మాట్లాడుతూ సంఘం ప్రారంభించి 100 సంవత్సరాలు పూర్తి అయిందన్నారు. డాక్టర్ హెగ్డేవార్ 16 మంది బాలలతో నాగపూర్ కేంద్రంగా సంఘం ప్రారంభించి పెద్ద పెద్ద నగరంలో 50 శాఖల వరకు విస్తరించి దేశంలో అన్ని ప్రాంతాల్లో ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలు ప్రారంభమయ్యాయన్నారు. ముఖ్యంగా ఆర్ఎస్ఎస్ స్థాపన జరిగిన 15 సంవత్సరాల తరువాత మాధవరావు సదాశివ గోల్వాల్కర్ తర్వాత బాధ్యతలతో దేశంలోని అన్ని జిల్లాల స్థాయి వరకు సంఘ శాఖలు విస్తరించాయన్నారు. అందరినీ ఏకీకృతం చేయడమే లక్ష్య సాధనగా ఈ వంద సంవత్సరములలో భాగంగా పంచ పరివర్తన్ దేశానికి ఎంతో అవసరమని భావించి ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా మొదటగా సామాజిక సమరసత, ప్రకృతి పర్యావరణ, కుటుంబ ప్రబోధన్, పౌర విధులు, స్వదేశీ వివరిస్తూ హిందువులకు సంస్కృతి, సంస్కారాలు తెలియజేసేలా ప్రోగ్రా



ములు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రతి పౌరుడు దేశ బాధ్యతలను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం అందరికీ "షమ్మీ బంగారం" అందించి ప్రసాద వితరణ చేపట్టారు. ఈ ఉత్సవములో మాననీయ జిల్లా సంఘచాలక్ సీఏ నిరంజనా చారితో పాటు ఘనవేష ధారి 56 స్వయం సేవకులు, మాతలు, బాలలు, దాదాపు145 మంది పాల్గొన్నారు.

# నేటి ప్రజా వాణి రద్దు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల కలెక్టరేట్లో సోమవారం నాడు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ సత్య ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తేదీ 22రోజున సమావేశమును ఏర్పాటు చేసినందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు, ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్‌కు రావొద్దని విజ్ఞప్తి చేశారు.

# తోట సాగర్‌ను పరామర్శించిన కేంద్రమంత్రి బండి

**సూర్య కరీంనగర్**



బిజెపి నాయకుడు, ఏడవ డివిజన్ హౌసింగ్ బోర్డ్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ తోట సాగర్ ఇటీవల మైల్డ్ హార్ట్ స్ట్రోక్‌తో అనారోగ్య బారిన పడ్డారు. ఆ సమయంలో ఢిల్లీలో ఉన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ తోట సాగర్ అనారోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని ఫోన్లో మాట్లాడిఆందోళన చెందవద్దని, ధైర్యంగా ఉండాలని నేనున్నాననే భరోసాను తోట సాగర్‌కు కల్పించారు. అయితే ఆదివారం రోజున తోట సాగర్ ఇంటికి నేరుగా కేంద్రమంత్రి బండి సంజయ్ వెళ్లి పరామర్శించారు. పరామర్శించిన వారిలో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, బిజెపి ఈస్ట్ జోన్ నాయకులు, హౌసింగ్ బోర్డ్ కాలనీ ప్రముఖులు, పెద్దలు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# భక్తిశ్రద్ధలతో మొదలైన ఎంగిలి పూల బతుకమ్మ పండుగ

**సూర్య, వీణవంక**



తొలిరోజు రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ శోభ ఉట్టిపడింది. బతుకమ్మ పండుగలో మొదటిరోజైన ఎంగిలి పువ్వు బతుకమ్మ వేడుకలు ఆహ్లాదంగా సాగుతున్నాయి. వీణవంక మండలంలోని ఊరూ వాడా రంగురంగుల పూలను ఒద్దికగా పేర్చి బతుకమ్మల చుట్టూ చేరి మహిళలు ఆడి పాడుతున్నారు. పూల సింగిడి నేలకు దిగిందా అన్నట్టుగా గ్రామాలన్ని బతుకమ్మలతో, ఆడపడుచులతోనూ మురిసిపోయాయి. మహిళామణుల పండుగగా పిలుచుకోనే బతుకమ్మలో సందడిగా ఆడిపాడుతున్నారు. బతుకమ్మ పండుగలో మొదటి రోజైన ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలు ఆహ్లాదంగా సాగుతున్నాయి. తీరొక్క పూలతో అందంగా తీర్దిదిద్దిన బతుకమ్మల చుట్టూ చేరి మహిళలు ఆడి పాడుతున్నారు. తెలంగాణలో మహిళలకు మహా ఇష్టమైన పండుగ బతుకమ్మ వేడుక. ఆదిపరాశక్తిని అరవిరిసిన సుమాల్లో దర్శిస్తూ, పాటలతో ప్రస్తుతిస్తూ పరవశించిపోతారు. 9 రోజుల ఈ వేడుకలో తంగేడు, జిల్లేడు, గునుగు, బంతి, చేమంతి ఇలా ఎన్నెన్నో కుసుమాలు ఈ పండుగ కోసమే పూశాయా అనిపిస్తాయి.

# ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ పండుగ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి ఇంటిల్లిపాది సంబరంగా జరుపుకునే ఆడబిడ్డల ఆత్మీయ ప్రకృతి పండుగ ఆదివారం ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమయింది. ఒక్కేసి పువ్వేసి చందమామ.. ఒక జాములయే చందమామ...బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో..చిత్తు చిత్తూల బొమ్మ శివుని ముద్దుల గుమ్మా.. అందాల బొమ్మ దొరికెనమ్మో ఈ వాడలోన... అంటూ ఆడపడుచులు తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగలో భాగంగా మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మను పెద్దపల్లి పట్టణంలో సంబరంగా జరుపుకున్నారు. రకరకాల పూలతో బతుకమ్మన అందంగా పేర్చి, గౌరమ్మను కొలుస్తూ పెద్ద ఎత్తున మహిళలు, యువతులు ఉత్సాహంగా పాటలు పాడుతూ బతుకమ్మ చుట్టూ తిరిగారు. వేడుకలు ముగిసిన అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేసి మహిళలు వాయినాలను ఇచ్చిపుచ్చుకున్నారు. మున్సిపల్ ఆధ్వర్యంలో ఆయా కాలనీలలో ఏర్పాట్లు చేశారు.



# ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 13 వ వర్ధంతి వేడుకలు

**సూర్య కోరుట్ల టౌన్**

కోరుట్ల పట్టణంలో ఆదివారం స్వర్గీయ కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహ కమిటీ అధ్యక్షులు ముల్క ప్రసాద్ అధ్యక్షతన కొండా లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు,విగ్రహ కమిటీ చైర్మన్,జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ..ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్రం కోసం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కొరకు అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు.వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్,మాజీ మున్సిపల్ చైర్మన్ అన్నం అనిల్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం,ఆడెపు మధు,పద్మశాలి సంఘం అధ్యక్షులు గుంటుక ప్రసాద్,శివ మార్కండేయ దేవాలయ చైర్మన్ జిల్లా ధనుంజయ్,పద్మశాలి



సంఘ రాష్ట్ర నాయకులు గడ్డం మధు,గుడ్ల మనోహర్,జక్కుల జగదీశ్వర్,గుండెటి రాజశేఖర్, పద్మశాలి యువత అధ్యక్షుడు జక్కుల ప్రవీణ్, బిజెపి పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్,బిజెపి నాయకులు సుదవేణి మహేష్,పోతుగంటి శ్రీనివాస్,మాసం ప్రసాద్,ఓం ప్రకాష్,సిపిఐ రాష్ట్ర నాయకులు చెన్న విశ్వనాథం,సుతారి రాములు, పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు కటకం వినయ్, ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్,సహాయ కార్యదర్శి గోసికొండ కుమారస్వామి,కోశాధికారి అందె రాజ్ కుమార్,విగ్రహా కమిటీ ఉపాధ్యక్షులు ఎక్కల్ దేవి నవీన్,ప్రధాన కార్యదర్శి కస్తూరి రమేష్,సహాయ కార్యదర్శి ఏంబేరి సత్యనారాయణ,కోశాధికారి మార్త సతీష్,వయోవృద్ధుల సంఘం అధ్యక్షులు ఎక్కలదేవి గంగాధర్,గాజెంగి లక్ష్మీపతి,వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ యతి రాజాం నర్సయ్య,డైరెక్టర్లు కటుకం దివాకర్, గోపాల్,పద్మశాలి సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి కార్యదర్శి కైరంకొండ రాజగంగాధర్,మాజీ కోశాధికారి అందే రమేష్,కోటి నవదుర్గ దేవాలయ మాజీ చైర్మన్ కటుకం జగదీశ్వర్, అడ్వకేట్స్ గోనె రాజేష్ ఖన్నా,అల్లె రాము,పద్మశాలి సంఘ డైరెక్టర్ ఎక్కల్ దేవి రామచంద్రం, పద్మశాలి యువత ఉపాధ్యక్షుడు బండి సురేష్ ప్రధాన కార్యదర్శి చింతకింది ప్రేమ్,క్యాషియర్ రుద్ర విగ్నేష్,డైరెక్టర్లు గాజంగి మహేష్,కస్తూరి కళాధర్,బైరి ఆనంద్,దేవాలయ డైరెక్టర్ సురేష్, పద్మశాలి సంఘ సీనియర్ నాయకులు మాజీ ఎంపీడీవో కటకం ప్రభు, గడ్డం రాజేంద్రప్రసాద్ మిట్టపల్లి రమేష్,ఎక్కల్ దేవి సురేందర్,భీమనాతి రాధా కిషన్,ఎడెల్లి శంకర్,చిలుక శ్రీనివాస్, గాజేంగి రాజారాం, యువజన నాయకులు గుంటుక ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మహానీయుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- మానకొండూరు మాజీ ఎమ్మెల్యే**

**- డా. రసమయి బాలకిషన్, ముదిరాజ్ రాష్ట్ర ప్రముఖ నాయకుడు అంబర్ పేట్ శంకర్‌లు**

**- పెద్ద లింగాపూర్ లో జ్యోతి బాపులే, సావిత్రి భాయి పూలే, పండుగ సాయన్నల విగ్రహాల ఆవిష్కరణ**

**సూర్య, ఇల్లంతకుంట**

దేశానికే చదువులు, మహిళలకు చదువు,నేర్పి ఉద్యోగులకు పునాది వేసిన మహనీయులు మహాత్మరావు జ్యోతి బాపులే, సావిత్రి భాయి పూలేలు అని,పండుగ సాయన్న పోరాట స్ఫూర్తి అని వారి ఆశయాలకానుగుణంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్,రాష్ట్ర ముదిరాజ్ ల ప్రముఖ నాయకులు అంబర్ పేట శంకర్ లు అన్నారు. ఆదివారం మండలం లోని పెద్ద లింగాపూర్ గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన మాహానీయుల విగ్రహాలను వారు ఆవిష్కరణ



చేశారు. అనంతరం గ్రామ, మండల ముదిరాజ్ సంఘాల అధ్యక్షులు ఎలవేణి రమేష్ అధ్యక్షతన కొనసాగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మహానీయుల జీవితపాఠం వారి ఆశయాలను కొనసాగించేందుకు,తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని యువతకు పిలుపునిచ్చారు.వారి గొప్పతనాలను కొనియాడారు. ఈ సమావేశంలో జడ్పి మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు,మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పల్లే నర్సింహారెడ్డి,జిల్లా అధ్యక్షులు చొప్పరి రామచంద్రం,బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డవేణి గోపి, తాజా మాజీ సర్పంచ్ గోడిశేల జితేందర్ గౌడ్, మాజీ ఎంపిటిసి స్వప్న కరుణాకర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ ఏద్దు కుమార్ యాదవ్, రాష్ట్ర బి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము రమేష్,జిల్లా, మండల, గ్రామాల మదిరాజ్ సంఘాల నాయకులు, రాజకీయ పార్టీ ల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎంగిలిపూల బతుకమ్మతో పూల జాతర ఆరంభం

**సూర్య, శంకరపట్నం**




ఎంగిలి పూల బతుకమ్మ పండుగ నీరాజనం ఆశ్వయుజ పాఢ్యమి నుంచి ఘనంగా ప్రారంభమవుతోంది. శంకరపట్నం మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం భక్తి శ్రద్ధలతో పండుగ ప్రారంభమైంది. గుమ్మడి, తంగేడు, గునుగు, చామంతి, పట్టుకుచ్చు పూలతో అలంకరించిన బతుకమ్మను ఆడపడుచులు కళాత్మకంగా పేర్చి, గౌరమ్మకు మొక్కుతూ ఆటపాటలతో సందడి చేశారు. మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై... తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మతో ముగియనున్న ఈ వేడుకలు గ్రామాలను పూలవనాలుగా మారుస్తాయి. పుట్టింటికి చేరిన ఆడబిడ్డలతో ఇళ్లు కొత్త కళతో వెలిగిపోయాయి. ముందు రోజు చేనూచెలక నుంచి సేకరించిన పూలను తడి వస్త్రంలో భద్రపరిచి, మరుసటి రోజు బతుకమ్మను అందంగా అలంకరిస్తారు. ఈ సంప్రదాయం కారణంగా మొదటి రోజుని ఎంగిలిపూల బతుకమ్మగా పిలుస్తారు. గునుగు పూలు ఈ వేడుకలో కీలకం. “రామరామ ఉయ్యాలో” అంటూ ఆడపడుచులు తొమ్మిది రోజుల పాటు సంబరాలు జరుపుతూ, అమ్మవారి దీవెనలతో సంతోషాన్ని పంచనున్నారు.



## పువ్వులనే పూజించే ఏకైక పండుగ బతుకమ్మ

**సూర్య, ఎండపల్లి వెల్గటూర్**



పువ్వులనే పూజించే ఏకైక పండుగ బతుకమ్మ అని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి అట్లూరి కాంత కుమారి అన్నారు. వెల్లటూరు మండలం కుమ్మరిపల్లి లోని తెలంగాణ ఆదర్శ పాఠశాల,జూనియర్ కళాశాల యందు అలాగే ఎండపల్లి మండలం పాత గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బతుకమ్మ సంబరాల్లో భాగంగా ముఖ్యఅతిథిగా శ్రీమతి అడ్లూరి కాంత కుమారి హాజరై ప్రసంగించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పువ్వులనే పూజించే ఏకైక పండుగ బతుకమ్మ పండుగ అని, మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడవల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది అని, అలాగే ఈ పండుగ యొక్క గొప్పతనాన్ని విశిష్టతను, చారిత్రక నేపథ్యాన్ని వివరించడం జరిగింది. అంతేగాక విద్యార్థులు దసరా సెలవులను ఈ బతుకమ్మ పండుగ ద్వారా సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు అందరూ స్పష్టమైన లక్ష్యం ఏర్పరచుకొని దాన్ని సాధించే దిశగా సాధన చేయాలని సమయాన్ని వృధా చేయకూడదని పేర్కొనడం జరిగింది. అనంతరం విద్యార్థులతో ఉపాధ్యాయునీలతో కలిసి బతుకమ్మ ఆటపాటల్లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కృష్ణ ప్రసాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ రాధారాణి ఎంపీడీఓ నరేష్ ఎమ్మార్వో అనిల్ కుమార్,అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా మొదలైన బతుకమ్మ వేడుకలు

**సూర్య బోయినపల్లి**



మండల వ్యాప్తంగా బతుకమ్మ వేడుకలు ఘనంగా ప్రారంభమ య్యాయి. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో మహిళలు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. మహిళలు గునుగు పువ్వు, తంగేడు పువ్వు తదితర పూలను సేకరించి బతుకమ్మను పేర్చారు. ఈ సందర్భంగా మహిళలు సాంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మలను పేర్చి, ఆట పాటలతో ఆడి పాడి సందడి చేసి, అందరినీ అలరించారు. మహిళలు మండలంలోని పలు గ్రామాల్లో వాడవాడలా బతుకమ్మ వేడుకలను ఘనం గా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగా ణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బతుకమ్మ రాష్ట్ర పండుగగా జరుపుకుంటున్న విషయాన్ని గుర్తుచేశారు.తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ పండుగలో ప్రతి రోజూ ప్రత్యేకమైన బతుకమ్మలు.. ఎంగిలిపూల బతుకమ్మ, అటుకుల బతుకమ్మ, ముద్దపప్పు బతుకమ్మ, నానబియ్యం బతుకమ్మ, అట్ల బతుకమ్మ, అలిగిన బతుకమ్మ, వేపకాయ బతుకమ్మ, చివరగా సద్దుల బతుకమ్మ ప్రత్యేక ఆకర్షణగ గెలవడంతోపాటు మహిళలు గ్రామస్తులు ప్రతి ఒక్కరు కూడా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేస్తారని అన్నారు.



## ముదిరాజ్‌లు ఐకమత్యంగా వుంటేనే రాజ్యాధికారం

**- ముదిరాజ్ రాష్ట్ర ప్రముఖ నాయకుడు అంబర్ పేట శంకర్**

**సూర్య, ఇల్లంతకుంట**

తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజులు అగ్రభాగంలో ఉన్నా కూడా రాజ్యాధి. కారం సాధించడంలో విఫలమైతున్నారని తెలంగాణ ప్రముఖ వ్యక్తి ప్రముఖ రాజకీయ నాయకుడు అంబర్పేట్ శంకర్ అభిప్రాయపడ్డారు.ఆదివారం మండలంలోని పెద్ద లింగాపూర్ గ్రామంలో మహాత్మ రావు జ్యోతిబాపూలే, సావిత్రి భాయి పూలే, పండుగ సాయన్నల విగ్రహాల ఆవిష్కరణలకు ప్రముఖ వ్యక్తిగా హాజరయ్యారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మెజార్టీ శాతం బీసీలుఉన్నప్పటికీ, రాజ్యాధికార సాధనలో బీసీలు అధికారం చేపట్ట లేకపోతున్నారని అభిప్రాయపడ్డారు. బీసీలు అందరు కూడా ఐక్యంగా పోరాడి రాష్ట్రంలో ముఖ్యమంత్రి పీఠాన్ని కైవాసం చేసు కోవాలని కోరారు. రానున్న ఎన్నికల్లో బీసీల సత్తా చాటి, ప్రభుత్వానికి తెలియజేయాలని ప్రతి ఒక్కరికి సూచించారు. పెద్ద లింగాపూర్ గ్రామంలో మహనీయుల విగ్రహాల ఆవిష్కరణకు తనను ఆహ్వానించినందుకు ఎంతో గర్వకారణంగా ఉందని చెప్పేసి ఆయన కొనియాడారు. మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలేతో పాటుగా పండుగ సాయన్నలు ఎంతగానో మన కోసం కృషి చేశారని వారి ఆశయ సాధన కోసం మనం తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని యువతకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పెద్ద లింగాపూర్ గ్రామ ప్రజాప్రతినిలు, మాజీ ప్రజాప్రతినిధులు కుల సంఘాల పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


## దసరా కానుకగా నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లను పంపిణీ చేయాలి

**- ఏమ్మార్పీఏస్ జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్**

**సూర్య,ఇల్లంతకుంట**



మండల కేంద్రంలో గత ప్రభుత్వం హాయాంలో డబుల్ బెడ్ రూం ఇళ్లను నిర్మించి 4 ఏళ్ళు గడుస్తుంది, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలలు గడిచిఓదని,ఆ ఇళ్లను దసరా కానుకగా వెంటనే పంపిణీ చేయాలని ఏమ్మార్పీఏస్ జిల్లా కో కన్వీనర్ సావనపల్లి రాకేష్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలలు గడుస్తున్నా లబ్ధిదారులకు కనీస సౌకర్యాలు కల్పించి పంపిణి చేయడంలో ప్రజా పాలన ప్రభుత్వం విఫలమైందని విమర్శలు చేశారు.గత ప్రభుత్వ హయాంలో ఇల్లంతకుంట గ్రామ పంచాయతీ కార్యాలయంలో మండల అధికారులు గ్రామ అధికా రులు, ప్రజా ప్రతినిధులు గ్రామ సభ ఏర్పాటు చేసి ప్రజలందరి సమక్షంలో 40 మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. అద్దె ఇంట్లో నివసిస్తూ నిరుపేద కుటుంబాలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే పంపిణి చేసి లబ్ధిదారులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మండల యువజన సంఘాల జెఏసి అధ్యక్షులు మామిడి విజయ్, బహుజన ఉద్యమ కారులు ఏనుగుల లింగన్న, దాసరి రవి తదితరులు పాల్గొన్నారు.









# ఒక్కేసి... పువ్వేసి చందమామ

## - ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమైన వేడుకలు

## - ఊరు వాడ ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు

<u>సూర్య ఉమ్మడి కరీంనగర్ ప్రతినిధి</u>

ఒక్కేసి... పువ్వేసి చందమామ అంటూ మహిళలు పాట పాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ వేడుకలను ఘనంగా ప్రారంభించారు. బతుకమ్మ పండుగలో భాగంగా మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మతో వేడుకలు ప్రారంభమయ్యాయి.తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే పూల పండుగ ఎంగిలిపూల బతుకమ్మ పండుగను ఆదివారం మహిళలు, చిన్నారులు ఘనంగా జరుపుకున్నారు. పూలతో దేవుళ్ళను పూజించే సంస్కృతినీ తెలంగాణ ఆడపడుచులు బతుకమ్మను ఆరాధిస్తారు. తీరొక్క పూల తో రంగు రంగులతో అలంకరించిన బతుకమ్మలను పేర్చి లక్ష్మీదేవి గౌరమ్మను పూజించి ఆడుతూ పాడారు. మహిళలు, చిన్నారులు డిజే పాటలతో, కొలాటాలతో ఆడుతూ పాడుతూ ఉల్లాసంగా బతుకమ్మ పండుగ జరుపుకున్నారు.























# నేటి నుండి ఘనంగా ప్రారంభం కానున్న శరన్నవరాత్రి ఉత్సవాలు

**- ఈనెల 22 నుండి అక్టోబర్ 2 వరకు ఉత్సవాలు**

**సూర్య మంథని**



మంథని పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి దేవాలయం లో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి ఈనెల 22 సోమవారం నుండి శరన్నవరాత్రి ఉత్సవములు ఘనంగా ప్రారంభం కానున్నాయి. ఈనెల 22 నుండి అక్టోబర్ 2 వ తేది గురువారం వరకు ఈ ఉత్సవాలు నిర్వహించబడతాయి. ప్రారంభం రోజున అమ్మవారి ఆలయంలో ఉదయం 6 గంటలకు అఖండ దీపారాధన, పుణ్యా వాచనము, 7 గంటల 45 నిమిషములకు కలశ స్థాపన, 9 గంటలకు నాద బ్రహ్మ సప్తాహ దీక్ష, ఈనెల 28 ఆదివారం రోజున రాత్రి 9 గంటలకు చక్రిభజన, 29 సోమవారం రోజున గోపాల కాలువలు, అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని గ్రామంలో ఊరేగింపు నిర్వహిస్తారు. రాత్రి 9 గంటలకు భజన, లలిత, దుర్గా జననము, పవళింపు సేవ, ఆశీర్వచనము కార్యక్రమములు నిర్వహిస్తారు. అమ్మవారిని తొమ్మిది రోజుల పాటు వివిధ దేవతా స్వరూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు జరపడం ఒక సాంప్రదాయం. ఆధ్యాత్మికత భావమును మానవులు పెంపొందించుకోవడానికి ఈ నవరాత్రి ఉత్సవాలు ఎంతో దోహదం చేస్తాయి. మంథని పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి దేవాలయంలో దేవీ నవ రాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయాన్ని అందంగా అలంకరించారు. తొమ్మిది రోజులపాటు జరిగే నవరాత్రి ఉత్సవాల్లో విశేష సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారు. ఈ నవరాత్రుల్లో ముత్తైదువలు అమ్మవారికి ఓడి బియ్యం నింపుకోవడం వల్ల ఎంతో శుభం కలుగుతుందని భక్తుల్లో ప్రగాఢ విశ్వాసం. నవరాత్రి ఉత్సవాల్లోని దసరా పండుగ చివరి రోజున అమ్మవారిని పట్టణ పురవీధుల గుండా ఊరేగిస్తారు. ప్రతి వాడలోను ఉట్టి కట్టి ఉట్టిని పగలగొడతారు. ఈ నవరాత్రి ఉత్సవాల్లో తొమ్మిది రోజుల పాటు ఎక్కాహం ( నిరంతర ) సామూహిక భజన కార్యక్రమం ఈ ఆలయంలో అత్యంత వైభవంగా జరుగుతుంది. అలాగే తొమ్మిది రోజులపాటు ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

## మండలం లో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని సిద్ది పల్లె గ్రామపంచాయతీ పరిధిలో గల శాల పల్లె క్రాస్ రోడ్ వద్ద ఆదివారం కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. మంథని నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తోట రాజ్ కుమార్ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారన్నారు. 1952లో ఆసిఫాబాద్ నుంచి శాసనసభకు ఎన్నికై 1971 వరకు ప్రాతినిధ్య వహించారన్నారు. తెలంగాణ కోసం 1969 లో మంత్రి పదవిని తృణప్రాయంగా త్యాగం చేసిన నిఖార్సైన తెలంగాణ రాజకీయవాది అని పేర్కొన్నారు. చేనేత రంగ అభివృద్ధికి ఎంతో కృషి చేశాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్, పెంచికల్ పేట్ మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ కొట్టే భూమయ్య, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మిమల్లు, జూలపల్లి మాజీ ఉపసర్పంచ్ పోలుదాసరి సాయి కుమార్, నాయకులు కొలిపాక శంకర్, పల్లె నారాయణ, మాటేటి కుమార్, ఎలబోయిన రామ్మూర్తి, అనవేన దేవేందర్, మట్ట శంకర్, బొడ్డుపెల్లి సదయ్య, నాగేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మూడు గ్రామాల్లో యూరియా పంపిణీ

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు ముప్పిరి తోట లోక పేట గ్రామాల్లో ఆదివారం రైతులకు యూరియా పంపిణీ చేసినట్లు ఏవో ఎం. ఉమాపతి తెలిపారు.ఎలిగేడు రైతు వేదిక నందు 450బస్తాల యూరియాను ఒక్కో రైతుకు రెండు చొప్పున, 180 బాటిల్ల నానో యూరియా, ముప్పిరితోటలో 340 బస్తాలు,లోకపేటలో 100 బస్తాల యూరియాను ఎటువంటి ఇబ్బందులు లేకుండా రైతులకు పంపిణీ చేయడం జరిగి%శీ%దని తెలిపారు. రైతులు అవసరానికి అనుగుణంగా యూరియా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఈవో విక్రం ఏ ఈ ఓ లు గణేష్, సురేష్, శరణ్య, సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## సింగరేణి లో కార్మికులకు లాభాల వాటా కు క్లియరెన్స్

**-నేడు ప్రకటించనున్న సీఎం**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో కార్మికులకు లాభాల వాటా కు క్లియరెన్స్ వచ్చింది. సోమవారం ఉదయం మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజా భవన్ లో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి లాభాల వాటా ప్రకటించనున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి లాభాల వాటా ను ప్రకటించనున్నట్లు సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ తెలిపారు.

## సింగరేణి యువ అధికారి నేత్రాలు సజీవం

**-విషాదంలోనూ నేత్రదానం చేసి ఇద్దరికీ చూపు ఇచ్చిన పవన్ కుమార్ తల్లిదండ్రులు**

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**



మహబూబ్‌నగర్ జిల్లా మల్యాల ప్రాంతానికి చెందిన తపట్ల పవన్ కుమార్ (28), సింగరేణి సంస్థ గోదావరిఖని యైటింక్లైన్ కాలనీలో నివసిస్తూ, ఏఎల్పీ గనిలో సీనియర్ మైనింగ్ సర్దార్‌గా పని చేస్తున్నాడు. శనివారం ఉదయం ఆయన ఇంట్లో ఆత్మహత్య చేసుకోగా, మృతదేహాన్ని గోదావరిఖని జీజీహెచ్ ఆస్పత్రికి తరలించారు.ఈ సందర్భంగా ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ నేత్రదానంపై సూచించగా, మృతుని తోటి అధికారి ఓవర్మెన్ జెట్టి ప్రశాంత్ తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. తొలుత నిరాకరించినప్పటికీ, చివరికి పవన్ కుమార్ నేత్రాలను దానం చేయడానికి కుటుంబసభ్యులు ముందుకు వచ్చారు. దీంతో ఆయన కార్నియాలను సేకరించి హైదరాబాదుకు తరలించారు. ఈ నిర్ణయం వల్ల ఇద్దరు అంధులకు కొత్త వెలుగులు ప్రసాదించబడ్డాయి. కన్నకొడుకును కోల్పోయిన విషాదంలో కూడా మాన వతా దృక్పథంతో కార్నియాలను దానం చేసిన తల్లిదండ్రులు, సోదరుడు చరణ్, బాబాయి శివతో పాటు వారిని ఒప్పించిన అధికారి ప్రశాంత్‌ను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్య దర్శి లింగమూర్తి, అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు, జిల్లా అధ్యక్షుడు లగిశెట్టి చంద్రమౌళి తదితరులు అభినందించారు.

## కవి బియ్యన తిరుపతి గద్దర్ పై రచించిన గేయం

**-'పాలదార' పుస్తకంలో ముద్రణ**

**సూర్య, సెంటినరీ కాలనీ**




ప్రజా యుద్ధ నౌక గద్దర్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ హిమాయత్‌నగర్ ముగ్ధం భవన్ సీపీఐ కార్యాలయంలో శనివారం గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కవి బియ్యన తిరుపతి రాసిన 'కొత్త దారి' పాటను సూర్యకిరణ్ 'పాలదార' పాటల పుస్తకంలో ముద్రించారు. ఈ సందర్భంగా అక్కడి కార్యక్రమంలో పాల్గొన్న ఉస్మానియా యూనివర్సిటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీం చేతుల మీదుగా తిరుపతి కి పాటల పుస్తకం అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీ కోదండరాం, ప్రజాకవి గోరేటి వెంకన్న, ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ తదితరులు హాజరై గద్దర్ స్ఫూర్తితో సమానత్వం, న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## వైభవంగా బతుకమ్మ వేడుకలు

**సూర్య ఎలిగేడు**




ఎలిగేడు మండలం లోని సుల్తాన్ పూర్ గ్రామంలో ప్రగతి టెక్నో స్కూల్ లోని శనివారం వైభవంగా బతుకమ్మ వేడుకలు ప్రధాన ఉపాధ్యాయుడు సురేందర్ ఘనంగా నిర్వహించారు. విద్యార్థి విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి రకరకాల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. మధ్యాహ్నం బతుకమ్మ పాటల పాడుతూ ,కోలాటం, ప్రదర్శనలు చేసి సందడి చేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయుడు సురేందర్ మాట్లాడుతూ బతుకమ్మ దసరా పండగలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమానికి విజయవంతం చేసిన మాజీ ఎంపీపీ స్రవంతి - మోహన్ రావు , ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో ఆర్ ఎస్ కే ఆపన్న హస్తం ఆధ్వర్యంలో శనివారం ముందస్తు బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఆర్ ఎస్ కే ఆపన్న హస్తం ఫౌండర్ రేండ్ల శారద కుమార్ స్వామి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో మహిళలు బతుకమ్మ వేడుకల్లో పాలుపంచుకున్నారు. పెద్ద సంఖ్యలో హాజరైన మహిళలు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి తెలంగాణ బతుకమ్మ పాటలు పాడుతూ బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు.

## చందుర్తి లో ఘనంగా దుర్గా దేవి ఆగమన్ శోభయాత్ర

**- అమ్మవారి శోభాయాత్ర లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్.**

**సూర్య చందుర్తి**



రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా లయన్స్ యూత్ నవదుర్గ ఉత్సవ సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గామాత అమ్మవారి శోభాయాత్ర(ఆగమనం)అంగరంగ వైభావంగా జరిగింది. మహారాష్ట్ర నాందేడ్ కు డోలాక్ కళాకారులూ డప్పు వాయిద్యాలు వాయిస్తూ చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.. ప్రభుత్వ విప్ కొబ్బరికాయ కొట్టి అమ్మవారి శోభా యాత్రను ప్రారంభించారు.. అనంతరం చావా డోలక్ బృందం కళాకారులతో కలసి సరదాగా డోలు వాయించారు.. అమ్మవారి దీవెనలతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రభుత్వ విప్ వేడుకున్నారు. లయన్స్ యూత్ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస్ రావు,సి ఐ వెంకటేశ్వర్లు, నాయకులు గొట్టే ప్రభాకర్, పులి సత్యం, మార్తా సత్తయ్య, సిరికొండ శ్రీనివాస్, చిర్రం తిరుపతి, ధారం రామచంద్రం,పులి నారాయణ,చిలుక త్రిబువన్, దేవుడు మల్లేశం, మేడిశెట్టి రాజు, బ్యాంకు తిరుపతి, షిర్డీ మల్లేశం, మెంగాని రవి, రాజూరి రవీందర్, మార్తా మల్లేశం,చిలుముల హన్మయ్య చారి, మట్కాం మల్లేశం, కార్యక్రమం నిర్వాహకులు మర్రి రమేష్, గుగ్గిళ్ల సాగర్, రాచర్ల సాయి, మేడిశెట్టి శ్రీహరి, చిరుత రాఖేస్, మేడిశెట్టి మధు, కైరా మధు, మర్రి తిరుమల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దేవి నవరాత్రి ఉత్సవాలకు తరలిన అమ్మవారి విగ్రహాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



దేవి నవరాత్రి ఉత్సవాలకు ఆదివారం సాయంత్రం అమ్మవారి విగ్రహాలు అన్ని గ్రామాలకు తరలివెళ్లాయి. సోమవారం నుంచి 9 రోజులు నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ క్రమంలో దుర్గాదేవి విగ్రహాలను పట్టణాల్లో కొనుగోలు చేసి గ్రామాలకు తరలించారు. ఈ సందర్భంగా డీజే భక్తి పాటలతో యువకులు విగ్రహాలను తరలించారు. రామగిరి మండలంలో కల్వచెర్ల, సెంటినరీ కాలనీ, రత్నాపూర్, నాగేపల్లి, బేగంపేట, లద్నాపూర్, తదితర గ్రామాల్లో దుర్గాదేవి విగ్రహాలను ఏర్పాటు చేయనున్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి ఊపిరి ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ...

**సూర్య జూలపల్లి**



స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి కృషి చేసిన ఆచార్యకొండ లక్ష్మణ్ బాపూజీ రాష్ట్రానికి చేసిన సేవలు మరువలేనివని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాతకుల అనిల్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాత కుల అనిల్ మాట్లాడుతూ స్వాతంత్ర సమర యోధుడిగా,నిజాం నిరంకుశ వ్యతిరేక పోరాటం లో పాల్గొని జైలు జీవితం గడిపిన గొప్ప వ్యక్తి అని,తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం కృషి చేసిన మహనీయుడని,జలదృశ్యం ముఖ్య కార కుడు, ఉద్యమానికి కేంద్రంగా తన నివాసాన్ని అంకురార్పణ చేసిన త్యాగశీలి అని అన్నారు. బాపూజీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం 1969 లో మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వదిలివేసిన గొప్ప నిబద్ధత కలిగిన గొప్ప రాజకీయ వ్యక్తి అని,1969 నుండి మలిదశ వరకు తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న మహానేత, రాష్ట్రంలో చేనేత సహకార రంగానికి ఎనలేని కృషి మరువలేనిది. అహింస మార్గంలో ప్రజలకు దిశా నిర్దేశం చేసిన దార్శనీయకుడు తెలంగాణ రైతాంగ కార్మిక వర్గాల, విద్యార్థుల కష్టాలను దగ్గరగా చూసి వారికి న్యాయం చేయాలని నిరంతరం పాటుపడిన వ్యక్తి కొండ లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యమాన్ని ఆచార్య బాపూజీ గా తన జీవన ధ్యేయంగా మార్చుకొని వ్యక్తిగత జీవితంలో ఎన్నో త్యాగాలు చేసినాడన్నారు.సదాసీదా జీవన విధానం, నిస్వార్ధ సేవలో చివరి వరకు స్ఫూర్తిగా నిలిచి 90 సంవత్సరాల వయస్సులో సైతం తెలంగాణ సాధించడం కోసం ఢిల్లీలో నిర్వహించిన ధర్నాలో పాల్గొన్నాడని గుర్తు చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్రను ప్రభుత్వం పాఠ్యాంశాలలో చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల ఉపాధ్యక్షుడు ఉప్పుల తిరుపతి,యువత విభాగం గ్రామాధ్యక్షుడు కొండ రవీందర్, నాయకులు దేవసాని ఆంజనేయులు, కోడూరి మహేష్,అందె మల్లేశం,వెంగళ వెంకటేశం, ఎస్ఎంసి మాజీ చైర్మన్ ఎదుల్ల కనకయ్య,రజక సంఘం అధ్యక్షుడు నగునూరి నారాయణ, గంగిపల్లి శ్రీనివాస్,దారవేని అరుణ్,గంగిపెల్లి సాగర్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్:**

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి వేడుకలు ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని డిపో క్రాస్ వద్ద ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో బాపూజీ చూపించిన తెగువను, పోరాటాన్ని, త్యాగం గొప్పదన్నారు. దశాబ్దాల పోరాటానికి నిలువెత్తు నిదర్శనం బాపూజీ అని అన్నారు. నిజాం పాలనపై నిప్పుల యుద్ధం చేసిన వీరుడు బాపుజీ అని, నిజాం పాలనను అంతమొందించడానికి తిరుగుబాటుకు వ్యూహరచన చేసింది బాపూజీనేనని అన్నారు. కొండ లక్ష్మణ్ లాంటి ఆదర్శమూర్తుల ఆశయాలను నేటి యువత కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ నాయకులు కుడికాల భాస్కర్, చిలుకమారి శ్రీనివాస్, మంచికట్ల వెంకట్రాజం, మంద రమేష్, విడపు రాజు, చందుపట్ల జనార్దన్, కామని రవీందర్, కొండ గణేష్, సంగెం సత్యనారాయణ పాల్గొన్నారు.

**- బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన కమిటి....**

హుజురాబాద్ పట్టణంలో కొండా లక్ష్మణ్ విగ్రహ ప్రతిష్టాపన కార్యవర్గ కమిటి ఆదివారం ఎంపికంయింది. కమిటి గౌరవ అధ్యక్షులుగా మంచికట్ల వెంకట్రాజం, విడపు రాజు, మంద రమేష్,



చందుపట్ల జనార్ధన్, కామని రవీందర్, కమిటి అధ్యక్షులుగా కుడికాల భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా కొండా గణేష్, ఉపాధ్యక్షులుగా చిలుకమారి శ్రీనివాస్, సంగెం సత్యనారాయణ, సబ్బని రాజేందర్, కోశాధికారిగా సబ్బని శివాజీ, కార్యదర్శులుగా పోతరాజు సంపత్, కూరపాటి రామచంద్రం, సంయుక్త కార్యదర్శులుగా బాషబత్తిని రమేష్, వేముల రమేష్, ఇప్పలపల్లి నరేష్, ఇప్పకాయల సాగర్, కార్యవర్గ సభ్యులుగా బండారి సదానందం, చిలుకమారి సత్యరాజు, సూర్యనారాయణ, రవీందర్, రమేష్, కుడికాల సాయి, సమ్మయ్య, జడల చిరంజీవి, కేదాసి శ్రీధర్, మండల యాదగిరి, చంద్రశేఖర్, బత్తుల సత్యం, మ్యాకం రాజగోపాల్, కుసుమ రవీందర్, దొంత వెంకటయ్య, దేవేందర్ లు ఎన్నికయ్యారు.

## జిల్లాలో ఉద్యమకారుల బస్ యాత్రకు సిద్ధం.

**సూర్య ఓదెల**



ఓదెల మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్. ఆయన మాట్లాడుతూ దసరా తరువాత మన పెద్దపల్లి జిల్లాలోని అని మండలంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బస్ యాత్ర చేపట్టనున్నట్లు కావున జిల్లాలోని ఉద్యమకారులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. స్వరాష్ట్ర సాధన కోసం తమ జీవితాలను త్యాగం చేసి రాష్ట్రం వచ్చిన తర్వాత అన్యాయానికి గురైన ఉద్యమకారులకు న్యాయం చేస్తామని ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం 250 గజాల ఇంటి స్థలాన్ని ఇచ్చి ఉద్యమకారుల ఆత్మ గౌరవాన్ని నిలబెడతామని చెప్పడం పట్ల ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఉద్యమకారులకు రానున్న రోజుల్లో అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు0 ఉద్యమకారుల సంక్షేమమే తమకు ముఖం అని పేర్కొన్నారు.ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి తెలంగాణ ఉద్యమకారునికి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని అన్నారు.జిల్లా మంత్రి శ్రీధర్ బాబు , పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంటు విజయ రమణ రావు , రామగుండం శాసన సభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ , ఎంపీ వంశీ నాయకత్వంలో నాయ్యం చేస్తా బాగుంటుంది అని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉద్యమకారులు ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి , కందుల సదాశివ్, చర్లపల్లి సురేష్ గౌడ్ , వేయిగండ్ల తిరుపతి , పలకల నరసింహారెడ్డి , గజ్వేల్లి రాజేశం ,బూరుగుపల్లి పుల్లారెడ్డి పలకల కర్ణాకర్ రెడ్డి , మాచర్ల రవీందర్ , అట్టపెల్లి రాజు , రామినేని శ్రీనివాస్ , కలవేని రాజయ్య ,కందుల రామయ్య , కందుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాథ్ సంకేత్ బీజి2 పత్తి రకంతో అధిక దిగుబడి...

**- డిఆర్ఎం.నాంపల్లి తిరుపతి.**

**సూర్య జూలపల్లి**



నాథ్ సంకేత్ బీజి2 పత్తి రకంతో రైతులు అధిక దిగుబడి పొందుతారని నాథ్ బయో జీన్స్( ఇండియా ) ప్రై. లిమిటెడ్.డిఆర్ఎం నాంపల్లి తిరుపతి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం బొప్పనపల్లి రవి వ్యవసాయ క్షేత్రంలో నాథ్ సంకేత్ బీజి2 పత్తి మెగా ఫీల్డ్ సందర్శించి రైతు బొప్పనపల్లి రవిని శాలువాతో సన్మానించి కంపెనీ తరపున కానుక ప్రదర్శనలో పాల్గొన్న రైతులు అడిగిన పలు సందేహాలకు కంపెనీ డిఆర్ఎం నాంపల్లి తిరుపతి వివరణ ఇస్తూ.. ప్రస్తుత సీజన్ లో రైతుకు నాథ్ సంకేత్ రకం విత్తనాలు వరదాయకమని,ఈ రకం విత్తనాలు మిగితా కంపెనీ విత్తనాలకంటే అధిక దిగిబడిని ఇవ్వడమేకాక, ఎక్కువగా చీడపీడలు పంటకు ఆశించవని,రసం పీల్చే పురుగులు పట్టదని,అంతే కాకుండా ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా మెట్ట వాతావరణంలో కూడా తట్టుకొని చక్కటి దిగుబడి వస్తుందని,ఇది త్వరగా కాపుకి రావటం వలన గులాబి రంగు పురుగు బెడద నుంచి తప్పించు కొని రైతులకు మేలు కలిగిస్తుంది. ఈ రకం పత్తి రసం పీల్చు పురుగులను సమర్ధవంతముగా ఎదుర్కోవడం వలన రైతులకు పురుగుమందుల ఖర్చు కూడా చాలా తక్కువ అని తెలిపారు.మండలంలోని చీమలపేట,పెద్దాపుర్,వడుకపూర్,అబ్బాపూర్,కుమ్మరికుంట,జూలపల్లి,గ్రామాల నుండి సుమారు 300 మంది రైతులు క్షేత్ర సందర్శన చేసి సంతృప్తి వ్యక్తం చేసి వచ్చే సీజన్ సంకేత్ పత్తి సాగు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్లు,డీలర్లు,రైతులు, కంపని ఎన్.ఎఫ్.ఏలు మహేందర్,జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## జిఎం కార్యాలయంలో స్టోర్ రూమ్‌గా మారిన వరండా

**సూర్య, సెంటినరీ కాలనీ 10 :**



సెంటినరీ కాలనీ లోని ఆర్జీ-3, అడ్రియాల జీఎం కార్యాలయంలో వరండా స్టోర్ రూమ్‌గా మారినట్లు కనిపిస్తుంది. వరండాలో ఎక్కడ చూసిన తొలగించిన కూలర్లు, బీరువాలు కానవస్తున్నాయి. వరండాలో అడ్డంగా ఉండడం తో ప్రతి రోజు వచ్చే అధికారులు, సిబ్బంది, సందర్శకులకు ఇబ్బంది కలుగుతుంది,

**- పి.వీ.రావు, సూర్య, సెంటినరీ కాలనీ**

## జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలో ప్రథమ బహుమతి సాధించిన క్రీడాకారులకు శాలువాతో సన్మానం

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండలంలోని హిమ్మత్రావుపేట గ్రామానికి చెందిన అండర్ 19 వాలీబాల్ టీం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లాలో అండర్ 19 వాలీబాల్ పోటీలు నిర్వహించిన ఈ పోటీలలో కొడిమ్యాల మండలంలోని హిమ్మత్రావుపేట గ్రామం టీం వారియర్స్ జిల్లా స్థాయిలో మొదటి బహుమతిని గెలుచుకున్నారు. ఈ మొదటి బహుమతి గెలుచుకున్న సందర్భంగా హిమ్మత్రావుపేట గ్రామానికి చెందిన అండర్ 19 వాలీబాల్ క్రీడాకారులకు తాజా మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు క్రీడాకారులకు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపినారు. కృష్ణారావు మాట్లాడుతూ ముసు ముందు మీరు రాష్ట్ర స్థాయిలో ,జాతీయ స్థాయిలో కూడా విజయం సాధించాలని అన్నారు. మీకు ఎల్లవేళలా నా వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా అన్నారు. ఇట్టి కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పునుగోటి కృష్ణారావు తిరుమలాపూర్ సింగిల్ విండో చైర్మన్ పోలు రాజేందర్, వాలీబాల్ టీం కోచ్ శ్రీనివాస్,శనివారంపేట మాజీ ఉప సర్పంచ్ గోలి ఐలయ్య, టిఆర్ఎస్ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బండి రాజేందర్. పడిగల దేవయ్య, పాల్గొన్నారు.

## వాణి సెకండరీ పాఠశాలలో బతుకమ్మ పండుగ వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని వాణి సెకండరీ పాఠశాలలో బతుకమ్మ పండుగ వేడుకలు అలరించాయి. పాఠశాల కరస్పాండెంట్ ప్రియదర్శిని ముందస్తు పిల్లలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అనేది తెలంగాణలో ముఖ్యమైన పండుగ అని, తెలంగాణ ఉద్య మంలో బతుకమ్మ పండుగ ప్రధాన పాత్ర పోషించిందని, మహిళలు పూల తో జరుపుకునే ప్రత్యేకమైనటువంటి దేశంలోనే ఏకైక పండుగ బతుకమ్మ పండుగ అని తెలియజేశారు. అనంతరం పిల్లలతో ఉపాధ్యాయులు టీచర్స్ బతుకమ్మ ఆడి పాడి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పీఈటి బుద్దుల తిరుపతి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామంలో ఆదివారం శ్రీ విరాట్ విశ్వకర్మ సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ భూమి పూజ చేశారు. భవన నిర్మాణం కోసం స్థానిక విశ్వకర్మ సంక్షేమ సంఘం మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ దృష్టికి తీసుకువెళ్లగా భవన నిర్మాణం కోసం రూ 5 లక్షల నిధులు మంజూరు చేయించినట్లు వారు తెలిపారు. విశ్వకర్మ సంక్షేమ సంఘం అభ్యర్థన మేరకు భవన పూర్తి నిర్మాణం కోసం మరో ఐదు లక్షల రూపాయల నిధులను ఎమ్మెల్యే విజయ రమణారావు దృష్టికి తీసుకువెళ్లి మంజూరు చేయిస్తానని మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విశ్వకర్మ సంక్షేమ సంఘం సభ్యులు సారయ్య గౌడ్ తో పాటు పలువురు నాయకులను శాలువాలతో సత్కరించారు.అధ్యక్షులు ధరణి మణికంఠ ఆచారి, ఉపాధ్యక్షులు రంగు సదానందం చారి, ప్రధాన కార్యదర్శి పోలోజు శ్రీనివాస్ చారి ,సహకార దర్శి శ్రీరామోజు వెంకటేశ్వర్లు, కార్యదర్శి సేపూరి కనకాచారి, కోశాధికారి రావుల సంపత్, గౌరవ సలహాదారులు బొజ్జ వెంకటేశ్వర్లు, ధరణి బిక్షపతి చారి, సభ్యులు గడ్డం వెంకటేశ్వర్లు, సేపూరి రవీంద్ర చారి, సేపూరి సుమన్, కందుకూరి రాజన్న ,కందుకూరి రవి ,మునిగంటి దేవేందర్, రంగు నారాయణ తో పాటు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాతృ పితృల జ్ఞాపకార్థం కోలలు పంపిణీ చేయడం ఎంతో అదృష్టం

**- సీనియర్ పాత్రికేయులు బాల శివప్రసాద్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



తమ మాతృ పితృల జ్ఞాపకార్థం మహిళలకు కోలలు పంపిణీ చేయడం ఎంతో అదృష్టం అని సీనియర్ పాత్రికేయులు బాల శివప్రసాద్ అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామంలోని గౌడ కాలనీలు, యాదవ్ నగర్, ముదిరాజ్ కాలనీలు, ఎస్సీ కాలనీలు, బిసి కాలనీలు, లక్ష్మారెకాపు కాలనీల కోలాటం మహిళ బృందాలకు సీనియర్ పాత్రికేయులు బాలే శివప్రసాద్ ఆధ్వర్యంలో వారి సొంత ఖర్చులతో స్థానిక నాయకులు, గ్రామస్తుల చేతుల మీదుగా మహిళ కోలాటం బృందాలకు కోలలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా శివ ప్రసాద్ మాట్లాడుతూ వారి మాతృపితృలు బాల చంద్రమ్మ-ఐలయ్యల జ్ఞాపకార్థం గ్రామంలోని మహిళలందరికి కోలలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వారి అమ్మానాన్నల జ్ఞాపకార్థం మహిళలకు కోలలు పంపిణీ చేయడం తమ అదృష్టంగా భావించారు. మహిళలు, ప్రజలు సద్దుల బతుకమ్మ, విజయదశమి వేడుకలు సంతోషంగా జరుపుకునే విధంగా ఆ లక్ష్మీ దేవత ఆశీర్వాదం గ్రామ, మండల ప్రజలందరిపై ఉండాలని కోరారు. కోలలను పంపిణీ చేసిన శివప్రసాద్ ను మహిళలు, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు ముస్కే రవి, మేడి అశోక్ గౌడ్, ముస్కు మధుకర్, అనుముల చంద్రయ్య, గుర్ల శ్రీనివాస్, అనుముల రాజిరెడ్డి, బక్కల రామన్న, చీర ఓదెలు, రానవేన రామస్వామి, కూస సతీష్, ఎండి రహీం ఖాన్, నోముల కిరణ్, ముస్కు సంపత్ రెడ్డి,జాల్ల రాజ్ కుమార్, నోముల శ్రీనివాస్, జంగిలి రాజేష్, చీర్లంచ రమేష్, గుర్ల నరేష్, ఆవుల రాజేశం,ముస్కే చెర్ల రవి,బందారి సంపత్, గుర్ల సతీష్, జంగిలి కుమార్ , గాజుల రాజేందర్, జంగిటి రాజయ్య, పోలోజు శ్రీనివాస్, సుంకరి కట్టయ్య,సుంకరి మల్లయ్య , జంగిలి కుమార్, ఎరుకల కృష్ణ, కొత్త రాజిరెడ్డి, మంద రాజిరెడ్డి,పెంట రాజయ్య, నోముల కనకయ్య, రానవేన వెంకట రాజ్యం, ముస్కే కుమార్, గొడుగు రాజ్ కుమార్, గొడుగు సతీష్, ఈర్ల హరీష్, గొడుగు మధునయ్య, చీర పోషాలు, అధిక సంఖ్యలో మహిళా మణులు పాల్గొన్నారు.



## వికలాంగుల పెన్షన్ పెంపు కోసం పోరాటానికి కంసాల శ్రీనివాస్ సంఘీభావం

**సూర్య కరీంనగర్**



వికలాంగుల పెన్షన్ పెంచాలని పోరాటం చేస్తున్న వికలాంగుల హక్కుల పోరాట సమితి కి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ మద్దతు ప్రకటించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు ఆసరా పెన్షన్, వికలాంగుల పెన్షన్లు పెంచుతామని ఇచ్చిన హామీని ఇప్పటికీ అమలు చేయకపోవడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరుగుతున్న ఉద్యమంలో భాగంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు కంసాల శ్రీనివాస్‌ను కలిసి సంఘీభావం కోరగా, ఆయన సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో దండు అంజయ్య మాదిగ, దండు వరలక్ష్మి మాదిగ, వాణి, రాజు, రత్నాకర్, పరుశురాం, చంద్రశేఖర్, మల్లేశం, నాగరాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్చార్జ్ బాధ్యత బీసీలకే ఇవ్వాలి

**- బీసీ జేసీ నాయకులు**

**సూర్య కరీంనగర్**



కరీంనగర్‌లోని మైత్రి హోటల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో బీసీ జేఏసీ నాయకులు కాంగ్రెస్ పార్టీని బీసీ డిక్లరేషన్ ప్రకారం బీసీలకు న్యాయం చేస్తూ, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ బాధ్యతలను బీసీలకే కేటాయించాలని డిమాండ్ చేశారు. అగ్రవర్ణాలకు ఇస్తే బీసీలకు అన్యాయం చేసినట్లవుతుందని, పురమల శ్రీనివాస్‌కు తిరిగి అవకాశం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో కె.శి. పెద్ది శ్రీధర్ రాజు, దొగ్గలి శ్రీధర్, మియాపురం రవీంద్ర చారి, గుమ్మడి శ్రీనివాస్, తాడూరి కృష్ణ, వాయిల రాజ్‌కుమార్, తాడూరి రవిచందర్, కరుణాకర్, కట్ల సంజిత్ మరియు బీసీ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగాలు చిరస్మరణీయం

**- మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గీకురు రవీందర్.**

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండల కేంద్రంలో బీసీ సంక్షేమం మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజకుమార్ ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని దార పోసిన మహనీయులు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారన్నారు. స్వాతంత్ర్య సమరంలో తెల్లదొరలకు వ్యతిరేకంగా గొంతెత్తి, నిజాం నిరంకుశత్వాన్ని ఎదురించి, తెలంగాణ తొలి మలి దశ ఉద్యమాల్లో ముందు నిలిచి, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన వీర యోధుడన్నారు.నాన్ ముల్కి గో బ్యాక్ అంటూ తెలంగాణ కోసం 1969లో మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్తయని కొనియాడారు. కాంగ్రెస్ వాదిగా తన రాజకీయ జీవిత కాలమంతా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు సిరవేని సంపత్, మండల నాయకులు పెసరు శ్రీనివాస్, బొల్లి రాములు, నిలిగొండ సంతోష్, చొప్పదండి సాయి కృష్ణ, చెరుకు సంపత్, పొగాకుల శ్రీకాంత్, బెజ్జంకి అంజయ్య, వద్లూరి రాజు, వేల్పుల సదానందం, మల్లం అనంతరాములు, ముక్కెర బాలయ్య, కుమారస్వామి, పెనుకుల రాజయ్య ముద్రవేణి కుమార్ పాల్గొన్నారు

## విశ్వకర్మ సంక్షేమ సంఘ భవనానికి నిధులు మంజూరు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వశ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామపంచాయితీలో శ్రీ విరాట్ విశ్వ కర్మ సంక్షేమ సంఘం భవన నిర్మాణా నికి రూ.5లక్షల నిధులు మంజూరు అయ్యాయని విశ్వకర్మ సంక్షేమ సంఘం అధ్యక్షులు ధరణి మణికంఠ ఆదివారం తెలిపారు. విశ్వకర్మ సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాల్సిందిగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయరమణారావు, మాజీ జెడ్పిటిసి గోపగోని సారయ్య గౌడ్‌లకు విన్న వించగా, వారు వెంటనే స్పందించి నూతన భవన నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేశారని మణికంఠ తెలిపారు. పనులు ప్రారంభమైన అనంతరం ఈ భవన నిర్మాణానికి మరో 5లక్షల రూపాయలు మంజూరు చేయిస్తానని గోప గాని సారయ్య గౌడ్ హామీ ఇచ్చారని మణికంఠ తెలిపారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు...

**- నివాళులర్పించిన జువ్వాడి కృష్ణారావు**

**సూర్య కోరుట్ల టౌన్**

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భం గా కోరుట్ల పట్టణంలో ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలితరం ఉద్యమకారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించారన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్,నాయకులు అన్నం అనిల్, ఎంబేరి నాగభూషణం,ఆడెపు మధు,రుద్ర శ్రీనివాస్,ముల్క ప్రసాద్, ధనుం జయ్,రమేష్,గడ్డం మధు,గుంటుక ప్రసాద్,శ్రీ వెంకటేశ్వర దేవాలయ అధ్య క్షులు ఎతిరాజం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు...

**సూర్య మెట్‌పల్లి**

స్వతంత్ర సమరయోధులు తెలంగాణ పోరాట నాయకుడు కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యం లో ఆ సంఘం పట్టణ అధ్యక్షుడు ద్యావన పెల్లి రాజారాం జాతీయ రహదారిపై గల లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని 24 పద్మశాలి కుల సంఘాల అధ్యక్ష, కార్యదర్శులతో పాటు సభ్యులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి

**సూర్య పెగడపల్లి**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పార్టీ మండల అధ్యక్షులు లోకమల్లారెడ్డి అన్నారు. మండలంలోని ఎల్లాపూర్ గ్రామంలో ఆదివారం బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన సంక్షే మ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేస్తూ పార్టీ గెలుపును ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ముద్దం మల్లేశం-అంజమ్మ,రంగు గంగాధర్ గౌడ్,పులి రాజేశం,మోదుంపల్లి రాజు, తిరుపతి,రంగు శ్రీనివాస్,వినోద్,కోరుకంటి రాజేశ్వరరావు,ఉప్పుగండ్ల నరేం దర్ రెడ్డి,తిరుమణి నరసింహారెడ్డి, గంగాధర్,భాస్కర్ రెడ్డి,ఉప్పులంచ లక్ష్మణ్, రాచకొండ ఆనందం, నాగుల రాజశేఖర్ గౌడ్,వెల్మ సత్యనారాయణ రెడ్డి, చిన్నం తిరుపతి,కాసెట్టి వీరేశం,మడిగల తిరుపతి, గోలి సంజీవరెడ్డి, ఎల్క తుర్తి రవి,కనుకయ్య,అరుణ్,జానీ పాషా,మోదుంపల్లి మల్లేశం, కోటలక్ష్మణ్, పెద్దిరాజేందర్,వెంకటేశం,స్వామి,ఆంజనేయులు,ఉదయ్,ఎస్లమొద్దీన్,చుక్క రెడ్డి, కనుకయ్య,అంజి,రాజు తదితరులు పాల్గొన్నారు.

## 22 నుండి టాస్ పరీక్షలు

**సూర్య మల్లాపూర్**

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ(టాస్) ఆధ్వర్యంలో నిర్వహించే టెన్త్, ఇంటర్ పరీక్షలు సెప్టెంబరు 22 నుంచి 28వ తేదీ వరకు నిర్వహించను న్నట్లు మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి తెలిపారు. పరీక్షలు రెండు సెషన్‌లలో నిర్వహిస్తారని సబ్జెక్టుల వారిగా మొదటి సెషన్ ఉదయం 9గం. నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, రెండో సెషన్ మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరుగుతుందని పేర్కొన్నారు.

## కొండ లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివి

**- పద్మశాలి సంఘం**

**సూర్య కరీంనగర్**



స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ కర్త ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు మరువలేనివని పద్మశాలి సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు వాసాల రమేష్, జిల్లా అధ్యక్షుడు మెతుకు సత్యం అన్నారు. బాపూజీ వర్ధంతి సందర్భంగా కరీంనగర్ బైపాస్ చౌరస్తాలోని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో వోల్లాల కృష్ణహరి, పోలు సత్యనారాయణ, గడ్డం శ్రీరాములు, గుడిమల్ల శ్రీకాంత్, చొప్పరి జయశ్రీ, మార్త ప్రకాష్, ఇప్పనపల్లి సాంబయ్య, గడ్డం వెంకటేశం, మల్లికార్జున్, స్వర్గం నర్సయ్య, వేముల చంద్రశేఖర్, వంగరి ఆంజనేయులు, వొద్నాల రవీందర్, ఎలిగేటి శ్రీనివాస్, ఎన్నం మునీందర్, ఎలిగేటి కిషన్, పిప్ప లక్ష్మీనారాయణ, గజ్వేల్ కనకయ్య, నర్సప్ప, మెతుకు కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని మార్కండేయ ఆలయం సమీపంలో ఆదివారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మహాత్మా శ్రీ శ్రీ కొండ బాపూజీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న దాసరి ఉష మాట్లాడుతూ పద్మశాలి సంఘం అభివృద్ధి కోసం పాటుపడాలని సంఘం ఐక్యంగా ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆడేపు శ్రీదేవి రాజు, పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు సబ్బని రాజమల్లు, మండల ప్రధాన కార్యదర్శి బైరిరాజవీరు, శ్రీరాంపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు గోలి సుధాకర్ పద్మశాలిసంఘం నాయకులు బైరికుమారస్వామి, గోలిరమణయ్య, చిలువేరు సంపత్ కుమార్, సబ్బనిశంకర్, ఒద్నాలశ్రీనివాస్, గాజుల శ్రీనివాస్, గోలిశేఖరులు, గుర్ల శ్రీనివాస్, కాగితపు రాజమౌళి, గుర్ల సంపత్,సంగంశ్రీనివాస్, చేరాలశంకర్, గుర్లనరేష్, ఎలగందుల నగేష్ , బండిమొగిలి, గౌడరవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# మాతృ పితృల జ్ఞాపకార్థం కోలలు పంపిణీ చేయడం ఎంతో అదృష్టం

## - సీనియర్ పాత్రికేయులు బాల శివప్రసాద్

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**

తమ మాతృ పితృల జ్ఞాపకార్థం మహిళలకు కోలలు పంపిణీ చేయడం ఎంతో అదృష్టం అని సీనియర్ పాత్రికేయులు బాల శివప్రసాద్ అన్నారు.కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామంలోని గౌడ కాలనీలు, యాదవ్ నగర్, ముదిరాజ్ కాలనీలు, ఎస్సీ కాలనీలు, బిసి కాలనీలు, లక్ష్మమారికాపు కాలనీలకోలాటం మహిళ బృందాలకు సీనియర్ పాత్రికేయులు బాలే శివప్రసాద్ ఆధ్వర్యంలో వారి సొంత ఖర్చులతో స్థానిక నాయకులు, గ్రామస్తుల చేతుల మీదుగా మహిళ కోలాటం బృందాలకు కోలలను పంపిణీ చేశారు ఈ సందర్భంలో శివ ప్రసాద్ మాట్లాడుతూ వారి మాతృపితృలు బాల చంద్రమ్మ-ఐలయ్యల జ్ఞాపకార్థం గ్రామంలోని మహిళలందరికి కోలలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వారి అమ్మానాన్నల జ్ఞాపకార్థం



మహిళలకు కోలలు పంపిణీ చేయడం తమ అదృష్టంగా భావించారు. మహిళలు, ప్రజలు సద్దుల బతుకమ్మ, విజయదశమి వేడుకలు సంతోషంగా జరుపుకునే విధంగా ఆ లక్ష్మీ దేవత ఆశీర్వాదం గ్రామ, మండల ప్రజలందరిపై ఉండాలని కోరారు.కోలలను పంపిణీ చేసిన శివప్రసాద్ ను మహిళలు, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు ముస్కె రవి, మేడి అశోక్ గౌడ్,ముస్కు మధుకర్, అనుముల చంద్రయ్య, గుడ్ల శ్రీనివాస్, అనుముల రాజిరెడ్డి, బక్కల రామన్న, చీర ఓదెలు, రానవేన రామస్వామి, కూస సతీష్, ఎండి రహీం ఖాన్, నోముల కిరణ్, ముస్కు సంపత్ రెడ్డి,జాల్ల రాజ్ కుమార్, నోముల శ్రీనివాస్, జంగిలి రాజేష్, చీర్లంచ రమేష్, గుడ్ల నరేష్, ఆవుల రాజేశం,ముస్కె చెర్ల రవి,బండారి సంపత్, గుడ్ల సతీష్, జంగిలి కుమార్ , గాజుల రాజేందర్, జంగిటి రాజయ్య, పోలోజు శ్రీనివాస్, సుంకరి కట్టయ్య,సుంకరి మల్లయ్య , జంగిలి కుమార్, ఎరుకల కృష్ణ, కొత్త రాజిరెడ్డి, మంద రాజిరెడ్డి,పెంట రాజయ్య, నోముల కనకయ్య, రానవేణ వెంకట రాజ్యం, ముస్కె కుమార్, గొడుగు రాజ్ కుమార్, గొడుగు సతీష్, ఈర్ల హరీష్, గొడుగు మధునయ్య , చీర పోషాలు,అధిక సంఖ్యలో మహిళా మణులు తదితరులు పాల్గొన్నారు.

---

# మమ్మద్ ప్రవక్త జన్మవృత్తాంత ప్రదర్శనను తిలకించిన మాజీ మంత్రి గంగుల

**సూర్య, కరీంనగర్**



మమ్మద్ ప్రవక్త 1500 జన్మదినాన్ని పురస్కరించుకొని కరీంనగర్ పట్టణం లోని మహాత్మ జ్యోతిబాపూలే మైదాన ంలో జమాతే ఇస్లామీ కరీంనగర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వారి జన్మవృత్తాంత ప్రదర్శనను మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తిలకించినారు.వీరి వెంట జమాతే ఇస్లామి జిల్లా అధ్యక్షులు సోహెద్ ఖాన్, మాజీ అధ్యక్షులు కైరుద్దీన్ మాజీ కార్పొరేటర్ వాల రమణా రావు, మాజీ కోఆప్షన్ సభ్యులు అంజద్ అలీ, మైనార్టీ నగర్ శాఖ అధ్యక్షులు మీర్ షౌకత్ అలీ, నాయకులు షేక్ యూసుఫ్. పలువురు మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అల్ఫోర్స్ బాలికల ఇ టెక్నో పాఠశాల విద్యార్థికి గ్రాండ్ ఛాంపియన్ షిప్

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ పట్టణ కేంద్రం లోని వావిలాలపల్లి అల్ఫోర్స్ బాలికల ఇ టెక్నో పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న శ్రీహిత రెడ్డి కరీంనగర్ లో "ఛాంపియన్ కరాటే డు అకాడమీ" వారు నిర్వహించిన అండర్ -14 రాష్ట్ర స్థాయి కరాటే పోటీలో "కుమితే" విభాగం లో గ్రాండ్ ఛాంపియన్ షిప్ సాధించినది దీనికి గాను విద్యార్థి విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అల్ఫోర్స్ విద్యాలయాల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి అభినందనలు తెలిపారు.

# కరీంనగర్ కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్చార్జ్ బాధ్యత బీసీలకే ఇవ్వాలి

## - బీసీ జేఏసీ నాయకులు

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్‌లోని మైత్రి హోటల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో బీసీ జేఏసీ నాయకులు కాంగ్రెస్ పార్టీని బీసీ డిక్లరేషన్ ప్రకారం బీసీలకు న్యాయం చేస్తూ, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ బాధ్యతలను బీసీలకే కేటాయించాలని డిమాండ్ చేశారు. అగ్రవర్ణాలకు ఇస్తే బీసీలకు అన్యాయం చేసినట్లవుతుందని, పురమల శ్రీనివాస్‌కు తిరిగి అవకాశం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో కె.శి. పెద్ది శ్రీధర్ రాజు, దొగ్గలి శ్రీధర్, మియాపురం రవీంద్ర చారి, గుమ్మడి శ్రీనివాస్, తాడూరి కృష్ణ, వాయిల రాజ్‌కుమార్, తాడూరి రవిచందర్, కరుణాకర్, కట్ట సంజీత్ మరియు బీసీ జేఏసీ నాయకులు పాల్గొన్నారు

# కొండ లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివి

## - పద్మశాలి సంఘం

**సూర్య, కరీంనగర్**



స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ కర్త ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు మరువలేనివని పద్మశాలి సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు వాసాల రమేష్, జిల్లా అధ్యక్షుడు మెతుకు సత్యం అన్నారు. బాపూజీ వర్ధంతి సందర్భంగా కరీంనగర్ బైపాస్ చౌరస్తాలోని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాం నిరంకుశ వ్యతిరేక పోరాటం నుండి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధన వరకు బాపూజీ చేసిన త్యాగాలు స్ఫూర్తిదాయకమని, ఆయన జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు.కార్యక్రమంలో వోల్లాల కృష్ణహరి, పోలు సత్యనారాయణ, గడ్డం శ్రీరాములు, గుడిమల్ల శ్రీకాంత్, చొప్పరి జయశ్రీ, మార్త ప్రకాష్, ఇప్పనపల్లి సాంబయ్య, గడ్డం వెంకటేశం, మల్లికార్జున్, స్వర్గం నర్సయ్య, వేముల చంద్రశేఖర్, వంగరి ఆంజనేయులు, వొడ్నాల రవీందర్, ఎలిగేటి శ్రీనివాస్, ఎన్నం మునీందర్, ఎలిగేటి కిషన్, పిప్ప లక్ష్మీనారాయణ, గజ్వేల్ కనకయ్య, నర్సప్ప, మెతుకు కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# చింతకుంటలో జరిగే రామ్ లీలా ఉత్సవాలు జయప్రదం చేయండి

**సూర్య, కరీంనగర్**



దసరా ఉత్సవాల్లో భాగంగా చింతకుంట ఎస్సారెస్పీ కెనాల్ వద్ద మొట్టమొదటిసారి రామ్ లీలా ఉత్సవాలను వచ్చే నెల రెండో తారీఖున పెద్ద ఎత్తున నిర్వహించ డానికి మంజునాథ యూత్ ఫ్రెండ్స్ గుర్రాల జయప్రకాశ్ రెడ్డి నిర్వహణలో నిర్వహిస్తున్న ఈ ప్రోగ్రాంకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరుతూ ప్రచారించి వాల్ పోస్టర్లను నేడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే పండుగ దసరా పండుగని ఈ పండుగకు చింతకుంట మొదటిసారి రామ్ లీలా ఉత్సవాలునిర్వహించడం అభినందన విషయమని దీనికి నిర్వహిస్తున్న నిర్వాహకులు జయప్రకాశ్ రెడ్డి మిత్రబృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఈ ఉత్సవానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. పోస్టర్ విడుదల కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి మాజీ కొత్తపల్లి మండల వైస్ ఎంపీపీ భూక్య తిరుపతి నాయక్ మాజీ కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్ టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రేణిగుంట రాజు మండల యూత్ నాయకులు పెరుమళ్ళ కమల్ గౌడ్ టిఆర్ఎస్ నాయకులు బెజ్జంకి సంపత్ గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు మణికంఠ గౌడ్ సాయి గౌడ్ సోను మహేష్ ప్రవీణ్ ఈశ్వర్ వేణు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రం లోని మార్కండేయ ఆలయం సమీప ంలో ఆదివారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మహాత్మా శ్రీ శ్రీ కొండ బాపూజీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న దాసరి ఉష మాట్లాడుతూ పద్మశాలి సంఘం అభివృద్ధి కోసం పాటుపడాలని సంఘం ఐక్యంగా ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆడెపు శ్రీదేవి రాజు, పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు సబ్బని రాజమల్లు, మండల ప్రధాన కార్యదర్శి బైరిరాజువీరు, శ్రీరాంపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు గోలిసుధాకర్ పద్మశాలిసంఘం నాయకులు బైరికుమారస్వామి, గోలిరమణ య్య, చిలువేరు సంపత్ కుమార్ , సబ్బనిశంకర్, ఒడ్నాలశ్రీనివాస్, గాజుల శ్రీనివాస్, గోలికేశవులు, గుడ్ల శ్రీనివాస్, కాగితపు రాజమౌళి, గుడ్ల సంపత్,సంగంశ్రీనివాస్, చేరాలశంకర్, గుడ్లనరేష్, ఎలగందుల నగేష్ , బండిమొగిలి, గౌడరవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# సేవా పక్వాడ్ లో భాగంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమం ఘనంగా

**సూర్య, యైటింక్లయిన్ కాలనీ.**



భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో, సేవా పక్వాడ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజున విశ్వకర్మ దేవాలయ ప్రాంగణంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించ బడింది. యువమోర్చా అధ్యక్షులు అనిల్ కుమార్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల్ల మహేష్, సేవా పక్షం రామగుండం అసెంబ్లీ కన్వీనర్ కొండపర్తి సంజీవ్ నాయకులు పాల్గొని మాట్లాడారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో 90 మిలియన్ల మరుగుదొడ్లు నిర్మించడం మోదీ ప్రభుత్వ గొప్ప విజయమని, దేశ వ్యాప్తంగా స్వచ్ఛ భారత్ సంకల్పాన్ని కొనసాగించేందుకు ప్రధానమంత్రి కట్టుబడి ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా సీనియర్ నాయకులు మూకిరి రాజు, మారేపల్లి శ్రీను, మండలం ప్రధాన కార్యదర్శి ఆకుల కుమార్, లింగం నాయకులు గంధం శంకర్, చెట్టిపల్లి నాగేందర్, దూడపాక కుమార్, ఆకుల అఖిల్ గౌడ్, ధనుష్, దావు రాజిరెడ్డి, నాదేం నర్సన్న, ముత్యాల బాలయ్య, రాజమౌళి, ముదం సత్తయ్యతో పాటు పలువురు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తోట కు ఘనంగా సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



బీసీ సంక్షేమ సంఘం మంథని నియోజకవర్గం అధ్యక్షులుగా నియమితులైన తోట రాజ్ కుమార్ ను ఆదివారం శాలపల్లి గ్రామంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్, పెంచికల్ పేట్ మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ కొట్టె భూమయ్య, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మిమ ల్లు, జూలపల్లి మాజీ ఉపసర్పంచ్ పోలుదాసరి సాయి కుమార్, నాయకులు కొలిపాక శంకర్, పల్లె నారాయణ, మాటేటి కుమార్, ఎలబోయిన రామ్మూర్తి, అనవేన దేవేందర్, మట్ట శంకర్, బొడ్డుపెల్లి సదయ్య, నాగేష్, సాన సురేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల పెన్షన్ పెంపు కోసం పోరాటానికి కంసాల శ్రీనివాస్ సంఘీభావం

**సూర్య, కరీంనగర్**



వికలాంగుల పెన్షన్ పెంచాలని పోరాటం చేస్తున్న వికలాంగుల హక్కుల పోరాట సమితి కి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ మద్దతు ప్రకటించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు ఆసరా పెన్షన్, వికలాంగుల పెన్షన్లు పెంచుతామని ఇచ్చిన హామీని ఇప్పటికీ అమలు చేయకపోవడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరుగుతున్న ఉద్యమంలో భాగంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు కంసాల శ్రీనివాస్‌ను కలిసి సంఘీభావం కోరగా, ఆయన సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో దండు అంజయ్య మాదిగ, దండు వరలక్ష్మి మాదిగ, వాణి, రాజు, రత్నాకర్, పరుశురాం, చంద్రశేఖర్, మల్లేశం, నాగరాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.